ANDHRA JYOTI, VIJAYAWADA Regd; No. HVJ 37

ఆంధ్రజ్యోతి

ఉదయం ★★★ Telephones: 74212, 7434

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

123213

సంపుటి 15
సంచిక 155

విజయవాడ, డిసెంబరు 7, 1974 శనివారం

6 పేజీలు
25 పైసలు

ఇమీస్ ఇమిటాల్

జీర్ణ శక్తిని, ఆకలిని కలిగించు రసాయన టానిక్ బలమును కలిగించును. రక్త వృద్ధిని చేయును.

అన్ని మందులషాపులలో దొరకును. 220 మి.లీ. సీసా రు.7-50

ఇండియన్ మెడిసిన్ ఇండస్ట్రీస్,
దూబగుంట నివాస్ — విజయవాడ-2.

గొప్ప పౌరాణిక నాటక పోటీలు

లలితకళా పరిషత్, నారాయణపురంవారు జనవరి '75లో పౌరాణిక నాటక పోటీలు జరుపుచున్నారు. ఉత్తమ ప్రదర్శనకు మొదటిబహుమతిగా రు.2000/-ద్వితీయబహుమతిగా రు.1000/- ఇవ్వబడును. ఇంకా అనేక బహుమతులు గలవు. ఎంట్రీలు డిసెంబరు 15 లోపల చేరవలెను. ప్రక్రియని 16-12-'74 నుండి ప్రారంభించి 25-12-74 తో ముగింపబడును. దరఖాస్తు ఫారము, నిబంధనలకు శ్రీ ఎన్. ఎం. సుబ్బాని, ఎం.ఏ., కార్యదర్శి (ప్రిన్సిపాల్ మహాత్మా గాంధి జూనియర్ కాలేజి) లలితకళా పరిషత్, నారాయణపురం, ఏలూరు-534406 కు వ్రాసి పొందవచ్చును.

సోమవారం వరకు పార్లమెంటులో ప్రతిపక్షాల సత్యాగ్రహం వాయిదా: స్పీకర్ సూచనకు మురార్జీ సమ్మతి

బీహార్ అసెంబ్లీలో సోవియెట్ టెలివిజన్ సంస్థ పటాటింగ్

న్యూఢిల్లీ, డిసెంబర్ 6— బీహార్ శాసనసభలో సోవియెట్ టెలివిజన్ ఫొటోగ్రాఫర్లు తీసిన ఫిల్మును స్వాధీనంచేసుకొనవలసిందిగా కేంద్ర ఉత్తర్వులు జారీచేసిందని, సమాచారశాఖ మంత్రి శ్రీ గుజ్రాల్ నిన్న రాజ్యసభలో ప్రకటించారు.

ఈ సమస్యను తెచ్చిన జనసంఘం సభ్యుడు డాక్టర్ రామ్‌కృపాల్‌సింగ్ ప్రశ్నకు సమాధానంచెబుతూ ఫిల్మును అప్పగించకపోవటంవల్లనే సోవియెట్ రేడియో టెలివిజన్ ఢిల్లీ బ్యూరోను ఆదేశించినట్లు ప్రకటించారు.

దేశంపట్ల ఆ ఫిల్ము బయటకు రవాణా కాకుండా చర్యలు గైకొనవలసిందని కస్టమ్స్ అధికారులను ఆదేశించినట్లు వివరించారు.

ఒకేకాన్పులో నల్గురుపిల్లలు

విజ్ఞా, డిసెంబరు 6— శ్రీమతి లోపా అనే గ్రామీణ స్త్రీ నిన్న ఇక్కడ ఆసుపత్రిలో ఒకే కాన్పులో నలుగురు పిల్లలను కన్నది.

ఆ పిల్లలు ఆడపిల్లలే. కాన్పు అయిన పదినిముషాలకే ఒకపిల్ల చనిపోయింది. మిగిలిన పిల్లలు కిలో పంతున బరువు కలవి. ఇప్పుడు రిల్లి. పిల్లలు క్షేమమని డాక్టర్ అన్నారు.

రాజ్యసభ అధ్యక్షుని సమక్షాన జరిగిన సభలో సి.బి.ఐ. నివేదికపై అంగీకారం కుదరని స్థితి

న్యూఢిల్లీ, డిసెంబర్ 6— లోకసభలో నేడు సంస్థాకాంగ్రెసు నాయకుడు శ్రీ మురార్జీ దేశాయ్ లేవనెత్తిన విజ్ఞప్తి మేరకు ప్రధాన ప్రతిపక్షాలు చేపట్టిన సత్యాగ్రహం సోమవారంవరకు వాయిదాపడింది.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, సంస్థా కాంగ్రెసు నాయకుడు శ్రీ మురార్జీ దేశాయ్‌తో తన గదిలో సంయుక్త సమావేశాన్ని జరిపిన తర్వాత స్పీకర్ శ్రీ జి.ఎస్. ధిల్లాన్ లోకసభలో ఒక ప్రకటన చేస్తూ సోమవారం వరకు సత్యాగ్రహాన్ని వాయిదా వేయాలన్న తన అభ్యర్థనను శ్రీ మురార్జీ దేశాయ్ అంగీకరించినట్లు వెల్లడించారు.

నేడు ప్రశ్నోత్తర సమయం ముగిసిన వెంటనే లోకసభ స్పీకర్ శ్రీ జి. ఎస్. ధిల్లాన్ సత్యాగ్రహం వాయిదాపడిందన్న విషయాన్ని వెల్లడించారు.

ఈ వార్త వినగానే కొందరు సభ్యులు పీఠ వాక్కాట్టికంగానైనా తొలగినందుకు హర్షధ్వానాలు చేస్తుండగా శ్రీ దేశాయ్, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి సంయుక్తంగా సమావేశమై సత్యాగ్రహ యత్నం వల్ల ఉత్పన్నమైన పరిస్థితిగురించి చర్చించినట్లు స్పీకర్ శ్రీ ధిల్లాన్ వెల్లడించారు.

ఈ సమావేశం ఫలితంగా సంస్థా కాంగ్రెసు నాయకుడు శ్రీ మురార్జీ దేశాయ్ కొందరు ప్రతిపక్ష నాయకులు పార్లమెంటు ఉభయ సభలలో నేటి మధ్యాహ్నంనుంచి ప్రారంభించవలసిన సత్యాగ్రహం సోమవారం వరకు ఆగిపోయింది.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, శ్రీ మురార్జీదేశాయులకు స్పీకరు శ్రీ ధిల్లాన్‌కు మధ్య జరిగిన సమావేశంలో అంగీకారం కుదరలేదు. కాని ప్రస్తుత ప్రతిష్టంభనకు పరిష్కారాన్ని కనుగొనడానికి మరింత వ్యవధి లేకూరేవిధంగా సత్యాగ్రహాన్ని తాత్కాలికంగా నిలుపుదల చేయాలని శ్రీ మురార్జీకి సూచించారు. అందుకు శ్రీ దేశాయ్ సమ్మతించారు.

లోకసభలో ఉద్రిక్తత

స్పీకర్‌కు, శ్రీమతి గాంధి, శ్రీ మురార్జీలకు మధ్య తుదిక్షణంలో జరిగిన సంప్రతింపుల పర్యవసానం గురించి వివరించడానికి ఉద్రిక్త వాతావరణంలో ఉత్కంఠతో నిరీక్షిస్తున్న లోకసభలో శ్రీ జి. ఎస్. ధిల్లాన్ సత్యాగ్రహం వాయిదాపడిందన్న విషయాన్ని వెల్లడించారు.

ఈ వార్త వినగానే కొందరు సభ్యులు పీఠ వాక్కాట్టికంగానైనా తొలగినందుకు హర్షధ్వానాలు చేస్తుండగా శ్రీ దేశాయ్, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి సంయుక్తంగా సమావేశమై సత్యాగ్రహ యత్నం వల్ల ఉత్పన్నమైన పరిస్థితిగురించి చర్చించినట్లు స్పీకర్ శ్రీ ధిల్లాన్ వెల్లడించారు.

ఈ సమావేశం ఫలితంగా తిరిగి సంప్రతింపులు జరగడానికి వీలుగా సోమవారంవరకు సత్యాగ్రహాన్ని వాయిదా వేయాలన్న తన సూచనను శ్రీ దేశాయ్ ఆమోదించినట్లు స్పీకర్ ప్రకటించారు.

తమపై ప్రతిపాదించిన సభాహక్కుల తీర్మానంలో ప్రతిపక్షం చేసిన ఆరోపణలు నేడు తగినంత వ్యవధి లేని కారణంగా రైల్వేల మంత్రి శ్రీ ఎల్.ఎన్. మిశ్రా సోమవారంనాడే సమాధానమివ్వాలని తాను కోరగలనని కూడా స్పీకర్ ప్రకటించారు.

శ్రీ ఎన్.ఎన్. మిశ్రా (సంస్థాకాంగ్రెసు) మాట్లాడుతూ, శ్రీ మురార్జీ దేశాయ్ మాత్రమే కాక, మరి కొందరు ప్రతిపక్ష నాయకులు కూడా సత్యాగ్రహంచేయడానికి నోటీసు ఇచ్చినట్లు తెలిపారు.

ప్రధాని ఈ విషయమై ప్రకటన చేయడానికి సంసిద్ధత చూపలేదా అని కొందరు సభ్యులు ప్రశ్నించగా, లేదని స్పీకర్ ఇదులు చెప్పారు.

శ్రీ మధులిమాయే మాట్లాడుతూ, ప్రధాని ఈ విషయమై సభలో ప్రకటన చేయడానికి ముందుకు వచ్చి సభవారికి కొన్ని హామీలు ఇవ్వగలరని తాను ఆశించినట్లు చెప్పారు.

తిరిగి సంప్రతింపులు జరిగేవరకు ఎలా విరమిస్తే "రాజీ ప్రకటన"ను చేయవలసిందిగా ప్రధానికి శ్రీ పిలూమోడీ విజ్ఞప్తి చేశారు.

శ్రీ జ్యోతిర్మయిబసు ప్రభుత్వ వైఖరి గురించి ప్రధానినుంచి వినడానికి తమపార్టీ తుహంవడుతున్న దన్నారు.

కొందరు కాంగ్రెసు సభ్యులు శ్రీ మిశ్రా ఇవ్వాళనే ప్రకటన చేయడానికి అవకాశమివ్వాలని కోరారు.

జనసంఘం నాయకుడు శ్రీ ఎ. బి. వాజ్‌పాయ్ అందుకు తన తెల్లటి అభ్యంతరం లేదని, అయితే, వ్యవహారాన్ని అంతటితో ముగింపడానికి తాను సమ్మతింపబోనని చెప్పారు.

నేడే తుది ముగింపుగోరితే ఈ విజ్ఞప్తిని కూడా నేడు ప్రకటించగలనని స్పీకర్ అన్నారు.

తాను వచ్చే వారం రాజధాని వెలుపలికి వెళ్ళవలసి వుంటుందని శ్రీ మిశ్రా చెప్పగా వ్యవహారాన్ని గురించి ఆలోచించడానికి ఆయనకు మరింత వ్యవధి చేకూరగలదని స్పీకర్ చెప్పారు.

ఆ సమయంలో కొందరు కాంగ్రెసు సభ్యులు రైల్వేల మంత్రి ప్రకటన చేయడానికి ఇవ్వాళనే అవకాశ మివ్వాలని గట్టిగా కోరగా, ప్రతిపక్షాలు అందుకు నేడు సిద్ధంగా లేవన్న కారణంపై సోమవారంనాటికి వాయిదావేసినట్లు స్పీకర్ ప్రకటించారు.

రాజ్యసభ అధ్యక్షుని సమక్షాన జరిగిన సభలో భిన్నాభిప్రాయాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 6— విషయాన్ని రహస్యంగా పుంచడానికి అంగీకరించిన పక్షంలో దిగజారిన రైల్వేల పరిస్థితి గురించి సి. బి. ఐ. నివేదికను చూపగల పని ప్రభుత్వం చేసిన పక్షాన అదేదో ఇవ్వవచ్చునని రాజ్యసభలో జనసంఘం నాయకుడు శ్రీ ఎల్.కె. అద్వాని నేడు ప్రభుత్వాన్ని కోరారు.

శ్రీ అద్వాని కాంగ్రెసు సభ్యులకిచ్చిన హామీలపై ఆక్షేపణ్ణు ఎదుర్కొన్నారు.

ఎదురుచూసిన సి.బి.ఐ. నివేదికలోని అంశాలను గోప్యంగా పుంచగలమని ప్రభుత్వం అంగీకరించకపోతే అందజేయగలమని ప్రభుత్వం అంగీకరించడంతో జనసంఘం నాయకుడు చిక్కులనుంచి బయటపడడానికి ప్రయత్నించుచున్నారని కాంగ్రెసు సభ్యులు ఆరోపించారు.

మంత్రుల స్థాయి, అధికారుల స్థాయి అధికారుల స్థాయిలలో జరిగిన అవినీతికి కాగితాలను, అధికార పత్రాలను కూడా తమకు పరిశీలనార్థం ఇవ్వాలని గట్టిగా కోరినట్టు తెలుస్తున్నది.

పార్లమెంటు వ్యవహారాల సహాయ మంత్రి శ్రీ ఓమ్‌మెహతా ఈ సమావేశంలో పాల్గొన్నారు. కొందరు సభ్యులు అనుమానపడిన విధంగా కేవలం వారాంతాన్ని కాకుండా సమగ్రమైన విచారణే ప్రభుత్వం ఇవ్వగలదని శ్రీ మెహతా ఈ సమావేశంలో స్పష్టంగా తెలియజేసినట్టు విశ్వసిస్తున్నారు.

అయితే, సి.బి.ఐ.తో పాటు మరికొన్ని ఇతర ప్రతిపక్షాల నాయకులు ప్రభుత్వం చేసిన ప్రతిపాదనపట్ల సుముఖతను వెల్లడించినట్టు తెలుస్తున్నది. అన్ని ప్రతిపక్షాల నాయకులు అదే సూచించి సి.బి.ఐ. నివేదికను మాత్రమే కోరుతూ పట్టారని, ప్రస్తుత సమయంలో ఇతర పేపర్లను పైళ్ళను కూడా ఇవ్వాలని అడగడం అసంబద్ధం కాగలదని ఈ వర్గాల ప్రతినిధులు అభిప్రాయపడినట్టు తెలుస్తున్నది.

ఈ సమావేశం 75 నిమిషాలపేపు జరిగింది. నేడు ఉభయ సభలలో సత్యాగ్రహం ప్రారంభించడానికి నిర్ణయించిన గడువు ఇంకా కొంత సేపటిలో పూర్తి అవుతుందనగా జనసంఘం నాయకుడు శ్రీ ఎల్. కె. అద్వాని ఈ సమావేశం నుంచి హుటాహుటిని వెళ్ళిపోయి లోకసభలోని కొందరు ప్రతిపక్ష నాయకులతో పార్టీపైన సమావేశానికి హాజరై, రాజ్యసభ అధ్యక్షుని సమక్షాన జరిగిన చర్చల సారాన్ని వివరించారు.

లోకసభలో ప్రతిపక్ష నాయకుల నిర్ణయం

లోకసభలో కొందరు ప్రతిపక్ష నాయకులు [illegible] కమిటీకాని తాత్కాలికమైన అన్ని రిపోర్టులతోనూ సి.బి.ఐ. సమగ్ర నివేదికను ప్రభుత్వం అందజేయకపోతే "సత్యాగ్రహం" జరపాలన్న ఎదురు కార్యక్రమాన్ని అమలుపరచడానికి నిర్ణయించుకున్నారు.

సి.బి.ఐ. నివేదిక ప్రకటనను కోరడాన్ని ఒక సంప్రదాయంగా చేయడం తమ ఉద్దేశం కాకపోయినప్పటికీ, భవిష్యత్తులో పార్లమెంట్ గౌరవ మర్యాదలకు, లేదా పార్లమెంట్ సభ్యుల నడవడికకు సంబంధించిన వివాదం తలెత్తినప్పుడు రిపోర్టులను కోరడాన్ని హక్కుగా భావించాలని కూడా వారు అభిప్రాయపడ్డారు.

స్పీకర్ శ్రీ జి.ఎస్. ధిల్లాన్ లోకసభలో ప్రశ్నోత్తర సమయం ముగిసిన వెంటనే ఒకప్రకటనచేస్తూ తాను ప్రధానితో, శ్రీ మురార్జీ దేశాయ్‌తో సమావేశం జరపనున్నట్టు తెలియజేశారు.

రాజ్యసభ అధ్యక్షుని సమక్షాన జరిగిన ప్రతిపక్ష నాయకుల సమావేశంలో విభేదాలు వ్యక్తంకాగానే ప్రతిపక్ష నాయకులలో ఒకరు అంగీకారం కుదరని కారణంగా ఉభయ సభలలో నేటి మధ్యాహ్నం 12-00 గంటలనుంచి సత్యాగ్రహం జరపాలన్న నిర్ణయానికి తాము కట్టుబడి వ్యవహరిస్తామని ప్రకటించారు.

ఈ చర్చలలో పాల్గొన్న పార్లమెంటరీ వ్యవహారాల సహాయ మంత్రి శ్రీ ఓమ్ మెహతా హుటాహుటిని సమావేశంనుంచి వెళ్ళిపోయి, ప్రధానిని కలుసుకొని, ఈ చర్చల రోపజిని నివేదించారు.

లోకంతీరు

"ఈరోజు స్వయంగా వడ్డిస్తున్నావు, పైగా ఇన్ని వంటకాలు!"

"మీకు తెలిస్తే, ఆ సి.బి.ఐ. నివేదికలో ఏముందో కొద్దిగా చెబుదురూ!"

ఎం.బి.బి.ఎస్. ప్రవేశ పరీక్షకు స్థానిక అభ్యర్థి నిర్వచనం

నాలుగేళ్ళ నివాసం వుంటే చాలునని హైకోర్టు తీర్పు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 6— నాలుగేళ్ళ పాటు తదవక పోయినప్పటికీ, ఎం. బి. బి. ఎస్. ప్రవేశ పరీక్షకు హాజరయ్యే శేదికి ముందు వారుగేళ్ళు ఆ ప్రాంతంలో నివసిస్తే ప్రభుత్వ ఉత్తర్వు 1221 లోని 'బి' నిబంధన కింద చెప్పబడిన స్థానిక అభ్యర్థి నిర్వచనం వర్తిస్తుందని హైకోర్టు న్యాయమూర్తి శ్రీ పి. చిన్నపరెడ్డి నిన్న తీర్పు చెప్పారు.

కొత్తపల్లికి చెందిన వి. వెంకన్న నాయుడు పెట్టుకున్న దరఖాస్తును న్యాయమూర్తి [illegible] యానాంకు మూడుమైళ్ళ దూరంలో వున్నది. ప్రస్తుతం పుదుచ్చేరిలోవున్న మాజీ ఫ్రెంచి ప్రాంతమైన యానాంలో అతడు తదువుకున్నాడు.

తన గ్రామంలో ఇంటర్మీడియట్ లేనందున, అతడు యానాం వెళ్ళి తదువుకున్నవాడు. ఉదయం వెళ్ళి, సాయంత్రం వచ్చేవాడు. అతని తలిదండ్రులు, వారి తలిదండ్రులు కూడా కొత్తపల్లిలో వుంటున్నారు.

అయినప్పటికీ, వెంకన్న నాయుడు స్థానిక అభ్యర్థికాడనే ఉద్దేశంతో, ఆంధ్ర వైద్యవిద్యాలయ ప్రాంతంలో ప్రవేశ పరీక్షకు అతడికి హాల్ టిక్కెట్లు ఇవ్వలేదు.

రిట్ పిటిషన్‌ను పెండింగులో వుంచి, అభ్యర్థిని పరీక్ష వ్రాయడానికి అనుమతించవలసిందిగా, కోర్టు ఇదివరలో తాత్కాలిక తీర్పు ఇచ్చింది.

దరఖాస్తును అనుమతిస్తూ కోర్టు నిన్న తుది తీర్పు ఇచ్చింది.

తమిళనాడు 241 పరుగులకు ఆలౌట్

హైదరాబాదు, డిసెంబరు 6- నేడిక్కడ ప్రారంభమైన మూడు రోజుల హైదరాబాదు-తమిళనాడు రంజీ ట్రోఫీ పోటీలో తమిళనాడు జట్టు ఆట ముగిసే సమయానికి 241 పరుగులు చేసి ఆలౌట్ అయింది.

"సమగ్రమైన సి.బి.ఐ. నివేదిక సమర్పించాలి"

రాజ్యసభలో శ్రీ అద్వాని ఉద్ఘాటన

న్యూఢిల్లీ, డిసెంబరు 6— విశదమైన రైల్వేల పరిస్థితి గురించి వివరాలను కూడా కలుపుకొనడానికి సి. బి. ఐ నివేదిక మాత్రమేగాక, ఈ వ్యవహారానికి చెందిన అన్ని పత్రాలు, కేసు డైరీలను కూడా ప్రతిపక్షాలు అందజేయాలని రాజ్యసభలో జనసంఘం నాయకుడు శ్రీ ఎల్.కె. అద్వాని నేడు ప్రభుత్వాన్ని కోరారు.

శ్రీ అద్వాని కాంగ్రెసు సభ్యులకిచ్చిన హామీలపై ఆక్షేపణ్ణు ఎదుర్కొన్నారు.

ఎదురుచూసిన సి.బి.ఐ. నివేదికలోని అంశాలను గోప్యంగా పుంచగలమని ప్రభుత్వం అంగీకరించకపోతే అందజేయగలమని ప్రభుత్వం అంగీకరించడంతో జనసంఘం నాయకుడు చిక్కులనుంచి బయటపడడానికి ప్రయత్నించుచున్నారని కాంగ్రెసు సభ్యులు ఆరోపించారు.

మంత్రుల స్థాయి, అధికారుల స్థాయి అధికారుల స్థాయిలలో జరిగిన అవినీతికి నిరసరాయుడు, అత్యాసావరుడైన వ్యక్తి (బుల్ మోహన్‌రామ్)ని బలిపశువుగా చేస్తున్నట్టు శ్రీ అద్వాని ఆరోపించారు.

నివేదిక సారాంశాన్నేగాక సమగ్రంగానే సమర్పించుచున్నట్టు సభా నాయకుడు శ్రీ ఉమాశంకరదీక్షిత్ తొలుత ప్రకటించారు.

మొత్తం నివేదికను ప్రతిపక్ష నాయకుల అమోదానికి ప్రభుత్వం అందజేయగలదని తాను అభిప్రాయపడుతున్నట్టు డిప్యూటీ చైర్మన్ శ్రీ మురహరి అన్నారు.

నివేదిక అంతా అంటే ప్రతి భాగమూ, ప్రభుత్వానికి, దర్యాప్తు సంస్థకు సభ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలు మాత్రం కాదని శ్రీ మురహరి వివరించారు.

ఈ సమస్యపై ప్రధాని శ్రీమతి ఇందిర సభలో ప్రకటన చేయగలరని, అప్పటి

మిగతా 3 వ పేజీలో

మణిపూర్‌లో కొత్త మిశ్రమ మంత్రివర్గం: ముఖ్యమంత్రిగా శ్రీ దొరేంద్రసింగ్

ఇంఫాల్, డిసెంబర్ 6— మణిపూర్‌లో కాంగ్రెస్ నాయకత్వాన ఇద్దరు సభ్యులుగల మిశ్రమ మంత్రివర్గం నేడిక్కడ ప్రమాణ స్వీకారంచేసింది.

ముఖ్యమంత్రిగా కాంగ్రెసు సభ్యుడు శ్రీ రాజ్‌కుమార్ దోరేంద్రసింగ్, యునైటెడ్ లెఫ్ట్‌నెస్టర్ పార్టీ సభ్యుడు శ్రీ మైదామ్ గౌమ్మాసింగ్ స్టేట్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు.

మిశ్రమ డెమొక్రాటిక్ లెఫ్ట్‌నెస్టర్ పార్టీలో కాంగ్రెస్, యునైటెడ్ లెఫ్ట్‌నెస్టర్ పార్టీలు సభ్యులు.

నిరాడంబరంగా జరిగిన ప్రమాణ స్వీకార పర్వోత్సవ కార్యక్రమాన్ని గవర్నర్ శ్రీ ఎల్. పి. సింగ్ నిర్వహించారు. ఆ తర్వాత ఆయన షిల్లాంగ్ వెళ్ళారు.

ముఖ్యమంత్రి దోరేంద్రసింగ్ పత్రికల వారితో మాట్లాడుతూ, తన మంత్రివర్గం విస్తరణ త్వరలో జరుగుతుం దన్నారు.

మణిపూర్‌లో గత ఫిబ్రవరిలో ఎన్నికలు జరిగిన తర్వాత ఇక్కడేర్పడిన మూడవ మిశ్రమ మంత్రివర్గం.

తొలిమంత్రివర్గం శ్రీ అలీముద్దీన్ నాయకత్వాన మార్చిలో ఏర్పడింది. దాంకి మణిపూర్ పీపుల్స్ పార్టీ, మణిపూర్ హిల్స్ యూనియన్, సోషలిస్టుపార్టీ, కుకికేషనల్ అసెంబ్లీ గ్రూప్, కొందరు ఇండిపెండెంట్ల మద్దతు వుండేది.

అప్పుడు కాంగ్రెస్, వి. పి. ఐ. ప్రోగ్రెసివ్ డెమొక్రాటిక్ ఫ్రంట్ పేరులో ప్రతిపక్షంగా వ్యవహరించేవి.

అయితే యునైటెడ్ లెఫ్ట్‌నెస్టర్ పార్టీ అధికారంలోకి వచ్చిన కొంతిగుంటలలోనే శ్రీ షైతా మరికొందరు నాయకులతో బయటికి వచ్చి వి.డి.ఎఫ్‌లో చేరారు. అప్పుడు మాత్రం ఎలాగో మంత్రివర్గం నిలిచింది. [illegible] పార్టీనుంచి వైదొలగినందుకో అలీముద్దీన్ మంత్రివర్గంలో తీసివేయబడినందుకో శ్రీ షైతా పరివారం ఆ పార్టీ నుంచి వైదొలగినందుకో అలీముద్దీన్ మంత్రివర్గంలో తీసివేయబడినందుకో తర్వాత, షైతా నాయకత్వాన మిశ్రమ మంత్రివర్గం ఏర్పడింది. అందులో మణిపూర్ హిల్స్ యూనియన్ (షైతావర్గం), కాంగ్రెస్, వి. పి. ఐ మణిపూర్ డెమొక్రాటిక్ పార్టీ భాగస్వాములు. డెమొక్రాటిక్ పార్టీ సభ్యులను కూడ మంత్రివర్గంలో చేర్చుకున్నారు. వారిలో నలుగురు తర్వాత కాంగ్రెస్‌లో చేరారు. వారిలో శ్రీ దోరేంద్రసింగ్ ఒకరు. ఆయన అప్పుడు స్పీకర్. అయితే, ఆ మంత్రివర్గంలో కాంగ్రెస్ చేరలేదు.

ప్రావిడెంట్ ఫండ్ నిధులు

కేంద్రం ఆదేశం

న్యూఢిల్లీ, డిసెంబరు 6— పరిశ్రమలు, వ్యాపారసంస్థల యజమానులు తమ ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్‌లో 45 శాతం కేంద్రప్రభుత్వ సెక్యూరిటీలలోను, 25 శాతం రాష్ట్ర ప్రభుత్వ సెక్యూరిటీలలోను పెట్టుబడి పెట్టాలని 31 శాతం పోస్టాఫీసు టైమ్ డిపాజిట్లు, చిన్నమొత్తాల పొదుపుల అకౌంట్లలోను వెయ్యాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ ఉత్తర్వు 1974 డిసెంబరు మొదటితేదీనుంచి 1975 మార్చి 31 వరకు అమలులో వుంటుంది.

ఈ మేరకు కేంద్ర కార్మిక మంత్రిత్వశాఖ ప్రకటన చేసింది. ఈ ఉత్తర్వు 1952 ప్రావిడెంట్ ఫండ్, పెన్షన్ ఫండ్ చట్టం నుంచి మినహాయింపు పొందిన, మినహాయింపులేని సంస్థలకు వర్తిస్తుంది.

పతాక దినోత్సవ నిధికి విరాళాలు

శ్రీ ఖందూభాయ్ దేశాయ్, శ్రీ వెంగళరావు విజ్ఞప్తి

హైదరాబాదు, డిసెంబరు 6— పతాక దినోత్సవ నిధికి ఉదారంగా విరాళాలివ్వవలసిందని రాష్ట్ర గవర్నరు శ్రీ ఖందూభాయ్‌దేశ్, ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

రేపు జరిగే "పతాక దినోత్సవం" సందర్భంగా యిచ్చిన సందేశంలో శ్రీ దేశాయ్, మాజీ సైనికుల వారి కుటుంబాల ఇబ్బందులను తొలగించటం, సైనికులకి అవసరమైన సౌకర్యాలు కల్పించడం ఈ నిధి వసూలు ప్రధాన లక్ష్యమని చెప్పారు. "మన సాయుధ దళాల ఆమోఘసేవను మనం ఈ రోజున గుర్తు జేసుకోవాలి"ని ఆయన అన్నారు.

చకొస్లొవేకియా ప్రధాని మహాబలిపురం రాక

వంగల్పట్, డిసెంబరు 6— చకొస్లొవేకియా ప్రధాని లుబోమీర్ స్ట్రౌగల్ సతీ సమేతంగా నిన్న మహాబలిపురం సందర్శించారు.

డాక్టర్ స్ట్రౌగల్ మహాబలిపురంలోని విశేషాలను ఆసక్తితో తిలకించారు. ఆయన సతీమణి కూంపుహార్ సేల్స్ ఎంపోరియంలో కొన్ని వస్తువులను జరిపుచేశారు.

అధికారులతో స్మగ్లర్ల సంబంధాలపై దర్యాప్తు

—లోకసభలో ఆర్థికమంత్రి హామీ

న్యూఢిల్లీ, డిసెంబర్ 6— స్మగ్లర్లకు రాజకీయనేతలతో, అధికారులతో సంబంధాలున్నాయనే ఆరోపణలను దృష్టిలో పుంచుకునే నిర్వహణలోవున్న స్మగ్లర్లను విచారించడం జరుగుతున్నదని ఆర్థికమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు లోకసభలో తెలియజేశారు.

అటువంటి సంబంధాల గురించి ప్రముఖ స్మగ్లరు హాజీమస్తాన్ అన్న మాటలకు కొందరు సభ్యులు ఇస్తున్నంత ప్రాధాన్యత తాను ఇవ్వనని ఆయన పేర్కొన్నారు.

"అవ్యక్తులెవరు, రాజకీయ, అధికార సంబంధాలు ఎవరివో" అన్న విషయాలు తెలియజేసేందుకు దర్యాప్తు పేరుగా జరగవలసివుందని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

ఇప్పుడు కొందరు స్మగ్లర్లను విచారిస్తున్నప్పుడు పైలోకం దృష్టిలో పెట్టుకుంటామని ఆయన వక్కాణించారు.

"ఒక స్మగ్లరు ఏదో చెప్పాడన్న ప్రాతిపదికపై ప్రభుత్వం రాజకీయవాదులను, అధికారులను అరెస్టుచేస్తూ పోలేదు." అని ఆయన అన్నారు.

ఈ ఆరోపణ రుజువైతే, రాజకీయవాదులుగాని, అధికారులుగాని ఎంత పెద్ద స్థాయిలో వారైనా సరే వారిపై తర్యతీసుకోవడానికి వందేహంతడోమని ఆయన స్పష్టం చేశారు.

పాకిస్తాన్ సేనలచే సరిహద్దుల ఉల్లంఘనలు

రాజ్యసభలో రక్షణమంత్రి స్వర్ణసింగ్ వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబరు 6— పాకిస్తాన్ వైపునుంచి పదేపదే సరిహద్దులను అతిక్రమించినవని, రక్షణమంత్రి శ్రీ స్వర్ణసింగ్ నేడు రాజ్యసభలో అంగీకరించారు. అయితే, ఈ సరిహద్దుల ఉల్లంఘనవల్ల ఆందోళన చెందనవసరం లేదని అన్నారు.

మన రక్షణదళాలు సరిహద్దులను నిరంతరం అప్రమత్తంగా పరిరక్షించుతున్నవని, అవసరమైతే కఠినచర్యలు గైకొనవలసిందిగా వారికి ఉత్తర్వులు కలవని ఆయన హామీ ఇచ్చారు.

శ్రీ ఎకాష్ వీర్ శాస్త్రి అడిగిన ప్రశ్నకు శ్రీ స్వరణ్‌సింగ్ సమాధానమిస్తూ 1974 నవంబరు 30 వ తేదీవరకు పాకిస్తాన్ 211 సార్లు భూమిపై సరిహద్దులను, 14 సార్లు గగన పరిధులను ఉల్లంఘించినదని వివరించారు.

1973లో భూమిపై సరిహద్దులను 166 సార్లు, 1972లో 1727 సార్లు, గగన తలాన్ని 1973లో 13సార్లు భూతలాన్ని, 18 సార్లు గగన తలాన్ని అతిక్రమించినట్టు కూడా ఆయన తెలియజేశారు.

స్థానిక కమాండర్ల సమావేశంలోనే చర్చలద్వారా ఈఉల్లంఘనలు జరుగకుండా నివారణ జరిగిందని శ్రీ స్వర్ణసింగ్ తెలియజేశారు.

పాక్ ప్రభుత్వానికి స్విస్ రాయబార కార్యాలయంద్వారా విరసన తెలియజేసినట్లు ఆయన పేర్కొన్నారు.

మన వైమానిక దళంలోని కొన్ని లోపాలను గురించి, ఇండియాకంటె పాకిస్తాన్‌దే ఆధిక్యత అంటూ ఇటీవల ఒక ఇంటర్వ్యూలో వైమానికదళం మాజీ అధికారి ఇచ్చిన ఇంటర్వ్యూలోని అంశాలలో ఏకీభవిస్తారా అని శ్రీ ఎస్. జి. గోరే ప్రశ్నించగా రక్షణ మంత్రి ఇలా అన్నారు:

'ప్రభుత్వం ఆ ఇంటర్వ్యూలోని అంశాలను పరిశీలించింది.

'కొందరు విపుణుల అంచనా ప్రకారం మన వైమానిక దళంలో లోపాలు వున్నవనడంలో సందేహంలేదు. అయితే ఈ లోపాలను తొలగించడానికి చర్యలు గైకొనడం జరుగుతున్నది."

సిమ్లాలో స్కూలు భవనం దగ్ధం

సిమ్లా డిసెంబరు 6— మూడు అంతస్తులగల సెంట్రల్ స్కూలు భవనం నిన్న ఇక్కడ అగ్నిప్రమాదంలో దగ్ధమైంది.

మూడు గంటలపాటు అగ్నిమాపకదళం పోరాడిన తరువాత మంటలు అదుపులోకి వచ్చినాయి.

ఆహ్వానము

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

విజయవాడ బ్రాంచి వారిచే తి. 7-12-74 శనివారం సా॥గం॥ 5-30లకు కృష్ణాజిల్లా పెనుగంచిప్రోలు గ్రామంలో సన్నకారు రైతులకు పాడి గేదెలను కొనుగోలు నిమిత్తము ఋణము లిచ్చు సందర్భమున రైతు సమావేశము జరుగును ఈ సమావేశములో యూనియన్ బ్యాంక్ రీజినల్ మేనేజరు గౌరవనీయులు శ్రీ జి. సత్యనారాయణరావు గారి సమక్షమున రాష్ట్రప్రభుత్వములు మరియు రహదారుల శాఖామాత్యులు గౌరవనీయులు శ్రీ చనుమోలు వెంకట్రావుగారిచే ఋణములు ఇవ్వబడును.

ఇట్లు
శ్రీ వెంకటేశ్వర కో ఆపరేటివ్ మిల్క్ సప్లై సొసైటీ లిమిటెడ్, పెనుగంచిప్రోలు.

జనవరి 7

సినిమా మాసపత్రిక

ఎడిటర్: మోహన్‌కుమార్

విడుదల!

- ఇంతవరకు డెమ్మిఫోలియో సైజులో వెలువడుతున్న స్క్రీన్‌ప్లే పక్షపత్రిక ఇకనుంచి సచిత్ర సినిమా మాసపత్రికగా ఆఫ్‌సెట్‌లో ఆరురంగుల ముద్రణతో ఆకర్షణీయంగా మద్రాసు నుంచి వెలువడుతుంది!
- వర్ణచిత్రాలు, తాజావార్తలు, ప్రత్యేక ఛాయాచిత్రాలతో మీ అభిమాన నటీనటుల రచనలు మరెన్నో ఆకర్షణలతో ప్రముఖ ఛాయాచిత్రకారుడు రచయిత మోహన్‌కుమార్ సంపాదకత్వంలో సర్వాంగసుందరంగా తాలిసంచిక జనవరి 7న మీ ముందుకు వస్తున్నది!
- ఈ సంచికలో 1975 కేలండర్ ఒక ప్రత్యేక ఆకర్షణ!
- సరికొత్త శీర్షికలతో, అనేక విశేష

1974 డిసెంబర్ 7 శనివారం	1974 డిసెంబర్ 8 ఆదివారం
శ్రీ ఆనంద నామ సంవత్సర కార్తీక బ॥ నవమి: సా॥ 3-03 ఉత్తర: రా॥ 3-46 వర్జ్యం: మ॥ 12-00 నుంచి 1-30 వరకు	శ్రీ ఆనంద నామ సంవత్సర కార్తీక బ॥ దశమి: రా॥ 1-07 హస్త: రా॥ 1-29 వర్జ్యం: ఉ॥ 11-43 నుంచి 1-29 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

కప్పల తక్కెడ

పాదరసంకంటె చంచలమైనవి మణిపూర్ రాజకీయాలు. అక్కడ ఏ పార్టీ ఏక్షణంలో ఎటు మొగ్గుతుందో తెలియదు. దీని ఫలితంగా ఆ రాష్ట్రంలో మంత్రివర్గాల అధికార కాల పరిమితిని సంవత్సరాలలో కాక, రోజులలో లెక్కవేయవలసిన పరిస్థితి ఏర్పడింది.

మొన్న పతనమైన శ్రీ షైజా మంత్రి వర్గం 148 రోజులు అధికారంలో వున్నది. అంతకు ముందు శ్రీ అలీముద్దీన్ మంత్రివర్గం 129 రోజులు అధికారంలో వున్నది ఇక శుక్రవారంనాడు ప్రమాణస్వీకారం చేసిన కొత్త మంత్రివర్గం ఎన్ని రోజులు అధికారంలో వుంటుందో చూడాలి.

మణిపూర్‌లో ఈ రాజకీయ అస్థిరత్వానికి కాంగ్రెసుపార్టీ కారణం కావడం మరింత బాధాకర విషయం. ఎన్నికల తర్వాత కడచిన మార్చిలో శ్రీ అలీముద్దీన్ ముఖ్యమంత్రిగా ఏర్పడిన మిశ్రమ మంత్రివర్గాన్ని శ్రీ షైజా కడచిన జూలైలో పడగొట్టడానికి కాంగ్రెసు ప్రోద్బలం వున్నది. ఆ యన కాంగ్రెసు, కమ్యూనిస్టుపార్టీతో కలిసి మిశ్రమ మంత్రి వర్గాన్ని ఏర్పరచారు. ఇప్పుడు తిరిగి మిశ్రమ మంత్రివర్గానికి సమర్థనను ఉపసంహరించుకోవడంద్వారా దాన్ని తిరిగి కాంగ్రెసు పడగొట్టింది. ఇందుకు తాను ఇదివరలో వ్యతిరేకించిన శ్రీ అలీముద్దీన్ వర్గంతోనే చేతులు కలపడం మరింత విచిత్రం.

ఈ కప్పల తక్కెడ వ్యవహారాన్ని ఏ విధంగాను సమర్థించడానికి వీలు లేదు. కాంగ్రెసు పార్టీ తాను సూచించిన ముగ్గురు సభ్యులను మంత్రివర్గంలో చేర్చుకొనడానికి శ్రీ షైజా నిరాకరించినందున ఆయనకు తన సమర్థనను ఉపసంహరించుకొని వుండవచ్చు. కాని, అసలే అస్థిరమైన రాష్ట్ర రాజకీయాలను మరింత అస్థిరంచేయగల ఈ చర్యకు—ఇంత స్వల్ప కారణాన్ని పురస్కరించుకుని—పాల్పడడం సమంజసం కాగలదా?

వివిధ రాష్ట్రాలలో రాజకీయ అస్థిరత్వానికి ప్రతిపక్షాలు బాధ్యత చేస్తున్నవని కాంగ్రెసు నాయకులు తరచుగా ధర్మోపన్యాసాలు చేస్తూ వుంటారు. కాని, తాను అధికారంలో లేని రాష్ట్రాల- కాంగ్రెసు పార్టీ చేస్తున్న ఘనకార్యం కూడా ఇంతేకాదా? మణిపూర్ అసెంబ్లీలో తగు మాత్రంగా స్థానాలు సంపాదించుకొనలేకపోయిన కాంగ్రెసు పార్టీ మొదటి నుంచి ఆ పార్టీలో చీలికలు తెచ్చి, ఈ పార్టీలో చీలికలుతెచ్చి అధికారంలోనికి రావాలని తాపత్రయపడుతున్నది. లేకపోతే, శ్రీ అలీముద్దీన్‌ను దింపి, శ్రీ షైజాను గద్దె ఎక్కించడం, తిరిగి ఆయన సహాయంతోనే ఈయనను గద్దె దింపడం ఎందుకు జరుగుతుంది? ఈ వ్యవహారాన్ని కాంగ్రెసు అధిష్ఠానవర్గం ఎలా అనుమతించిందో తెలియదు.

అరవై మంది సభ్యులు గల అసెంబ్లీలో ఇప్పుడు శ్రీ దొరేంద్రసింగ్ ముఖ్యమంత్రిగా ఏర్పడిన కొత్త మిశ్రమ మంత్రివర్గానికి 34 మంది సభ్యుల సమర్థన వున్నదట. కడచిన జూలై 11వ తేదీన శ్రీ షైజా మంత్రివర్గం ఏర్పడినప్పుడు దాని సంఖ్యాబలం కూడా సరిగా ముప్పయినాలుగే. అందువల్ల, తన సంఖ్యాబలాన్ని చూపుకొని కొత్త మంత్రివర్గం సంతోషించవలసిన దేమీలేదు. మెజారిటీ మైనారిటీగా మారిపోవడానికి ఒక్క రోజు చాలు. పదవులు దొరకని ఏ కొద్ది మంది సమర్థనను ఉపసంహరించుకున్నా, తిరిగి సంక్షోభంతప్పదు. అప్పుడు ముగురు కాంగ్రెసు సభ్యులు ముందు పార్టీ నుంచి వైదొలగి ఒకటి రెండు రోజులలో తిరిగి మనసు మార్చుకున్నందునే నేటి మిశ్రమ మంత్రివర్గం సంఖ్యాబలం 34 అయిందట

అధికార వ్యామోహం తప్ప మరొక ప్రాతిపదిక లేని మంత్రివర్గాలు అస్థిరత్వం లప్పుడు. వీటివల్ల ప్రజలకు చేకూరగల మేలు కించిత్తు కూడా వుండదు.

ధరల అదుపులో సహకార మార్కెటింగ్ సొసైటీలపాత్ర

ఉత్పత్తి దారులనుంచి నేరుగా కొనుగోలుచేసి విక్రయించాలని ముఖ్యమంత్రి సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 6— ధరలు అదుపుకాని నిత్యావసర వస్తువులను నేరుగా ఉత్పత్తిదారులనుంచి కొనుగోలుచేసి సరసమైన ధరలకు విక్రయించాలని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడు సహకార మార్కెటింగ్ సొసైటీలకు సలహా ఇచ్చారు.

సహకారశాఖ ఆఫీసర్ల సభను ఇక్కడ ప్రారంభిస్తూ ఈ పనిచేయడంలో సహకార సంఘాలు విఫలమైతే మొత్తం వ్యాపారం దాదాపు నే స్వీకరించడానికి ప్రభుత్వం వెనుకాడబోదని ముఖ్యమంత్రి హెచ్చరించారు.

సూపర్ బజార్లు ఇప్పుడు లాభాలమీద నడుస్తున్నందుకు సంతోషం ప్రకటించారు.

పనియోగదారులకు అవసరమైన సరకులను సామాన్యునికి అందుబాటులోకి తీసుకొని రావలసిన బాధ్యత సూపర్ బజార్లకు కలదని, దియ్యం, నూనెలు ఇతర ధాన్యాలు పరాసరి ఉత్పత్తి దారులనుంచి కొనుగోలు చేసినట్లయితేనే ఈ పని సాధ్యమని ఆయన స్పష్టం చేశారు.

రాజస్థాన్‌లోని మార్వాడీలు ఆంధ్ర నుంచి కందులు, పెసలు కొనుగోలుచేసి ఎక్కువ ధరలపై మనకు వస్తులు గా అమ్ముతున్నపుడు సహకార సంఘాలు ఉత్పత్తిదారులనుంచే సరకులు ఎందుకు కొనరాదో అర్థంకావడం లేదని శ్రీ వెంగళ రావు విమర్శించారు.

వస్తుల మిలులను ఈలక్ష్యానికై సద్వినియోగం చేసుకొనాలని ఆయన సూచించారు.

ప్రయోగాత్మకంగానైనా కొన్ని జిల్లా మార్కెటింగ్ సొసైటీలు ఈ వ్యాపారాన్ని ప్రారంభించాలని, ధరలను అదుపుచేయడానికి ఇదొక్కటే మార్గమని, ప్రయివేట్ వ్యాపారంలో పోటీకి రాకపోతే ధరలు అదుపులోకి రాలేవని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

ఈ సంవత్సరంలోనే సహకార సంఘాలలో కానవస్తున్న కొన్ని అవకతవకలను ముఖ్యమంత్రి చూపించారు. ఉదాహరణకు గిరిజనాభివృద్ధి సంస్థ ఎజెన్సీ ప్రాంతాలలోని ఉత్పత్తిదారుల నుంచి చింతపండును సరాసరి కొనుగోలుచేసి విశాఖపట్టణంలోనే విక్రయించింది. అయితే అన్ని జిల్లాలలో గల సహకార మార్కెటింగ్ సొసైటీల ద్వారా ఎందుకు పంపిణీ చేయలేదో అర్థం కాలేదని, అలా విక్రయం జరిగితే బజారు ధరలకంటె తక్కువ ధరలకే వినియోగదారులకు సరకు లభించేదని శ్రీ వెంగళ రావు విమర్శించారు.

సూపర్ బజార్లు స్టేట్ మార్కెటింగ్ షెడ్ రేషన్ మధ్య సమన్వయం వుండాలని కూడా ముఖ్యమంత్రి సూచించారు.

ముఖ్యమంత్రి తన ప్రసంగంలో పని చేసున్న లేదా మూలపడిన సహకార రైసుమిల్లుల తీరును తీవ్రంగా దుయ్యబట్టారు.

రాష్ట్రంలో సుమారు 120 మిల్లులు వున్నాయని అంటూ ముఖ్యమంత్రి ఈ సూటి ప్రశ్న వేశారు

"ఈ 120 మిల్లులలో ఎన్ని పని చేస్తున్నాయి. వీటిలో అసలు ఎన్ని తలుపులు తీయకుండా మూసివున్నాయి? ఇవి సక్రమంగా పనిచేయడానికి సహకార శాఖ ఇన్ని సంవత్సరాలనుంచి ఏమిచేస్తున్నది? అసలు ధాన్యం ఉత్పత్తి కాని ప్రాంతాలలో కొన్ని రైసు మిల్లులను నెలకొల్పడం జరిగినదన్నది యదార్థం కాదా?"

ఈ రైసు మిల్లులను సక్రమంగా పని చేసేటట్టు చేయగల్గితే మార్కెటింగ్ సొసైటీలు కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆ మిల్లులలో మరపట్టించ వచ్చునని ఆయన సూచించారు

సరకులను సరసమైన ధరలకు వినియోగదారులకు అందజేయవలసిన సమయం ఆసన్నమైనదని, అధికారులు ఈ సంస్థలలోనే ఆలోచించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

మార్కెటింగ్ సొసైటీలు ఎరువులు వంపిణీ చేయడానికి మాత్రమేకాదని, అవని పరిశ్రమల శాఖ నిర్వహించగలదని కూడా హెచ్చరించారు.

సహకార రంగంలో నవ్యులమిల్లులు, సూనెమిల్లులు కలవన్నసంగతి గుర్తుచేస్తూ ఈ మిల్లులు ఏమిచేస్తున్నవని అధికారులను సూటిప్రశ్న ఆయన అడిగారు.

ఈ మిల్లులు సక్రమంగా పనిచేయడానికి అధికారులు చర్యలు గైకొనవచ్చునని శ్రీ వెంగళరావు అన్నారు.

బలహీనవర్గాలకు సరసత సాకర్యాలు ఇతోధికంగా కల్పించవచ్చునని ఆయన సూచించారు.

తమిళనాడులోని భూమి తనఖా బ్యాంకులు రమ మిల్లులలో కొంత భాగం బలహీనవర్గాలకు ఇవ్వాలని కేటాయించాయని, రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ విధానాన్ని పరిశీలిస్తున్నదని, త్వరలో నిర్ణయం గైకొనగలమని ఆయన ప్రకటించారు.

గృహ నిర్మాణావసరాలకు, సహకార బ్యాంకులనుంచి తీసుకొని బిల్లులపై స్టాంపు డ్యూటీని రద్దుచేసే సమస్యను ప్రభుత్వం పరిశీలించుతున్నదని కూడా ముఖ్యమంత్రి పెల్లడిచేశారు.

నాగార్జునసాగర్, పోచంపాడు ఆయకట్టుకింద భూముల అభివృద్ధికి బిల్లులు ఇచ్చేందుకై వ్యవస్థను నెలకొల్పడానికి ప్రభుత్వం సంకల్పించిందనికూడా ఆయన పెల్లడి చేశారు.

సభకు రాష్ట్ర సహకార శాఖ మంత్రి శ్రీ బత్తిన పుల్లారావు అధ్యక్షత వహించారు.

నాన్-క్రికెట్ క్రీడాకారులపట్ల నిర్లక్ష్యం

కొద్ది కాలం నుంచి 'క్రికెట్' ఆటకు వ్యతిరేకత మన దేశంలో అద్భుతంగా కనిపిస్తున్నది క్రికెట్ పట్ల అతిమోజువల్ల ఇతర ఆటల పట్ల నిర్లక్ష్యం ఏర్పడిం నిర్లక్ష్యం ఏర్పడడానికి కారణం కావచ్చు. అసంఖ్యాకవర్గం అలజడి చేయడం సహజం.

ఈ నాడు మనం ఎంతగానో పాశ్చాత్య నాగరికత అనుకరణకు ప్రయత్నం చేస్తున్నాము. వారి వేష భాషలు పాటించడంతో పాటు వారి ఆట పాటలను కూడా చేయడం నాగరికతగా భావిస్తున్నాము. సవనాగరిక సమాజంలో స్థానం కోసం చేసే ప్రయత్నంలో "క్రికెట్ గేమ్" అలవడుకొనడానికి మనం అలవాటుపడ్డాము.

క్రికెట్ ఆటలో కనీసపు ప్రవేశం, "ఓవర్"కు ఎన్నిబంతులో తెలియని వారు ఈ నాడు జరుగుతున్న క్రికెట్ పోటీల ప్రేక్షకులలోను, రేడియో ప్రత్యక్ష వ్యాఖ్యాన శ్రోతలలోను అనేకులు కలరని అనడం అతిశయోక్తికాదు. క్రికెట్ అంటే తెలియదంటే అవహేళన చేస్తారనే భయం కొద్దీ ఈ విద్య ప్రచారంలోనికి వచ్చింది.

నేడు మనం ఇంతగా అదరించే క్రికెట్ జననం అంగ్లభూమిలో 1148నుంచి 1603 మధ్యకాలంలో 'బ్యూడర్' ప్రభువుల పరిపాలనాకాలంలో క్రికెట్ ఆడబడేది. 1744 వరకు ఈ ఆటకు "రూల్స్"లేవు. 1781లో లండన్‌లోగల మేరిబోన్ క్రికెట్‌క్లబ్ ఆటను క్రమపద్ధతిలో ఆడడానికి కొన్ని నియమాలు ఏర్పరుచింది. అంతకుముందు క్రికెట్ బ్యాట్ కర్ర ఆకారంలో వుండేది. అట్టస్థలం సరిగా వుండేదికాదు. 1885 లో "స్పిన బౌలింగ్" పద్ధతి ప్రవేశపెట్టబడింది. అప్పుడు ఇప్పటివలెకాక ఒకే వికెట్‌తో ఆడేవారు. "ఓవర్ ఆరమ్ ఫాస్ట్ బౌలింగ్" 1884నుంచి అడబడుతున్నది. ఇప్పుడు మనం వాడే క్రికెట్ బ్యాట్‌కు రూపమిచ్చింది. ఆంగ్ల క్రికెట్ మేధావి ప్రడు.

ఆంగ్ల పరిపాలనాకాలం తొలి రోజులలో క్రికెట్ మన దేశంలో ప్రవేశపెట్టబడింది. అప్పటినుంచి మన దేశంలో ఇది వివిధ ప్రాంతాలలో ఆడబడుతున్నది. మొదటి అర్ధశతాబ్ద కాలంలో అంతగాబహుళ ప్రచారం ఈ ఆటకు లభించలేదు. క్రికెట్ తొలిరోజులలో దాన్ని ఆదరించినది, ప్రతిభ కలిగిన అటగాళ్ళుగా గుర్తింపుపొందినది తెలుగువారు అనవచ్చు. కోటబుచ్చిబాబు, రామస్వామిల ప్రావీణ్యత అందరికీ తెలిసినదే. డాక్టర్ పట్టి ప్రోత్సాహంతో జాన్‌హోప్, సట్‌క్లిఫ్‌ల మనదేశం పర్యటించడంతో క్రికెట్‌కు విశేష ప్రచారం లభించింది.

1932లో మొదటిసారిగా ఆంగ్ల దేశం పర్యటించిన తొలి భారతీయ జట్టుకు సారథి తెలుగు బిడ్డ 'సి. కె.'.

ఇటీవల ఇంగ్లండు దేశ పర్యటనలో మన జట్టుకు ఘోర పరాజయం లభించడంతో మన దేశంలో క్రికెట్ క్రేజ్ అంగ్గంలని భావించడం పొరపాటు అని వెస్టిండీస్ పర్యటన నిరూపించింది. మనం ఎంతగానో ఆదరించి ఆడుతున్న క్రికెట్‌లో అంతర్జాతీయ రంగంలో మనం ఒక స్థానం సంపాదించుకోలేకపోయాము.

ఇప్పుడు క్రికెట్ వ్యతిరేకతతో ప్రారంభమైన ఉద్యమానికి ముఖ్య కారణం క్రికెట్ ఆటకు, ఆటగాళ్ళకు లభిస్తున్న ఇహ ప్రచారం, ఆర్థికలాభం ఇతర ఆటగాళ్ళకు లేకపోవడమే అని అనవచ్చు. ఈ నాడు క్రికెట్ ఆటగాడు తాను ఒక ప్రత్యేక వర్గానికి చెందిన క్రీడాకారునిగా అహం, ఇతర ఆటగాళ్ళ కన్న తాను ఏదో సాధించినట్టు భావించి ఇతర క్రీడాకారులను చులకనగా చూడడం కొన్ని చోట్ల జరుగుతున్నది. తాను సాధించిన విజయాలకు మెప్పు లభించకపోవడమే కాక, అవమానాలను పొందిందాకకి ఏ క్రీడాకారుడు సహించలేడు.

అనేకసార్లు అంతర్రాష్ట్ర హాకీలో విజయాలు సాధించిన మన జట్టుకు కాని, ఆసియా క్రీడలలో విజయాలు పొందిన క్రీడాకారులకు కాని మనదేశ పత్రికలు, రేడియో యిచ్చిన ప్రచారం ఏమిటి అన్నది అందరికీ తెలుసు.

ఏమైనా, ఒక ఆటకు విశేష ప్రచారమిచ్చి, మిగిలిన ఆటలలో సమర్థులైన భారత దేశానికి అంతర్జాతీయ రంగంలో కీర్తి తెచ్చిన క్రీడాకారులకు కనీసపు గుర్తింపు లేకుండా వుండడం సహించదగినది. అన్ని ఆటలకు సమానంగా ఆదరణ, ప్రచారం లభించడం ఆరోగ్యకరం. క్రికెట్‌లో మనకు ఒక స్థానం లేకపోయినా ఆటగాళ్ళు కీర్తించడంకలదు కాని. ఇటీవల జరిగిన ఆసియా క్రీడలలో స్వర్ణపతక విజేతలు చౌహాన్, శ్రీరామ్ సింగ్, యోహాన్, శివనాథ్‌సింగ్‌కు లభించిన గౌరవం, ప్రచారా లేటివి? ఈ వ్యత్యాసం పోయినానాడే మన క్రీడారంగం బాగుపడేది.

—ముకరమ్

"నిరుద్యోగ నిర్మూలనకు పరిశ్రమలు స్థాపించండి"

విద్యాధిక యువకులకు ముఖ్యమంత్రి సలహా: శ్రీ రామాస్ట్రా బోర్డు ఫ్యాక్టరీకి శంకుస్థాపన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 6—నల్లగొండ జిల్లా సరేడుపల్లి శ్రీ రామా స్ట్రాబోర్డు ఫ్యాక్టరీకి ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నిన్న శంకుస్థాపన చేశారు.

ఎక్సైజు శాఖ మంత్రి శ్రీ వి. పురుషోత్తమరెడ్డి అధ్యక్షత వహించారు.

ఈ ఫ్యాక్టరీని ఇద్దరు యువ వ్యవసాయదారులు శ్రీ వి. కోటేశ్వరరావు, శ్రీ కె. జానకిరామరెడ్డి, రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి సంస్థ సహకారంతో నెలకొల్పుతున్నారు.

కొద్ది సంవత్సరాలలో రాష్ట్రం దేశ పారిశ్రామిక పటంలో చేరగలదని ముఖ్యమంత్రి అన్నారు.

విద్యావంతులైన యువకులు ఉద్యోగాల కోసం పోకుండా పరిశ్రమలు నెలకొల్పే విషయం ఆలోచించాలని ఆయన సూచించారు.

మంత్రి శ్రీ వి. పురుషోత్తమరెడ్డి ఉపన్యసిస్తూ, మిర్యాలగూడెంవద్ద పంచదార ఫ్యాక్టరీ ఏర్పాటుతో, అక్కడ డిస్టిలరీస్ ఏర్పాటుకు కూడా అవకాశం ఏర్పడిందన్నారు.

నల్లగొండలో ఖనిజ వనరులున్నాయని మరిన్ని పరిశ్రమలు నెలకొల్పే కమిత్తం వాటిని సర్వే చేయవలసి వుందన్నారు.

రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి సంస్థ చైర్మన్ శ్రీ వి. రామచంద్రారెడ్డి మాట్లాడుతూ దనవంతులు, పారిశ్రామికాభివృద్ధి సంస్థతో పెట్టుబడులు పెట్టాలని కోరారు.

తొలుత కంపెనీ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ వి. కోటేశ్వరరావు స్వాగతం చెప్పారు. శ్రీ కె. జితేందర్ రెడ్డి, శ్రీ ఓంకార్ ప్రభృతులు కూడా ప్రసంగించారు.

శ్రీ కె. జానకిరామరెడ్డి వందన సమర్పణ చేశారు.

చలనచిత్ర సంస్థ పాలక మండలి అధ్యక్షులుగా శ్రీ ప్రభాకరరెడ్డి ఎన్నిక

హైదరాబాద్, డిసెంబరు 6— చలనచిత్ర సంస్థ పాలకమండలి అధ్యక్షులుగా కాననమండలి సభ్యుడు, మాజీ మంత్రి శ్రీ కె. ప్రభాకరరెడ్డి నిన్న ఇక్కడ జరిగిన సమావేశంలో ఎన్నికయ్యారు

ఆ సంస్థ నటన బౌండ్ ఇంజనీరింగ్, సినిమటోగ్రఫీ, దర్శకత్వం, మేకప్ మొదలైన నవాటిలో శిక్షణ ఇస్తుంది.

రేపు ప్రభుత్వం ఆహారధాన్యాల రేషనింగ్ ప్రవేశపెట్టడానికి ప్రాథమిక చర్యలు తీసికొంటున్నట్టు మద్రాసు వార్త.

షెడ్యూల్డు జాతులవారికి 9 కోట్లతో అభివృద్ధి పథకం

—మంత్రి శ్రీ భాట్టం వెలడి

హైదరాబాద్, డిసెంబర్ 6—రాష్ట్రంలోని షెడ్యూల్డు తెగల ఆర్థిక పరిస్థితులు మెరుగుపరచడానికి తొమ్మిది కోట్ల రూపాయల వ్యయంతో కార్యక్రమం రాష్ట్రం షెడ్యూల్డు తెగుల ఆర్థిక సహాయ సంస్థ రూపొందించినట్టు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ భాట్టం శ్రీ రామమూర్తి నే డిక్కడి విలేకరులకు చెప్పారు.

ఇటువంటి సహాయ సంస్థ భారత దేశంలో ఇది ఒక్కటేనని, ఇప్పుడు ఆ సంస్థ 1.8 కోట్ల రూపాయల వాటాధనంతో ఉందని ఆయన తెలియచేశారు. పథకాలకు ఆర్థిక సహాయం చేయడానికి వీలుగా ఆ సంస్థకు బ్యాంకులు వాటాధనానికి సుమారు అయిదు లక్షల ధనం యిస్తాయని ఆయన చెప్పారు.

తుటీర, లఘుపరిశ్రమలు, వ్యవసాయ ప్రాతిపదికగల పరిశ్రమలు, పశు సంవర్ధక, భూమి, నీటివనరుల అభివృద్ధికి సంబంధించి పెక్కు కార్యక్రమాలను ఆ సంస్థ తయారుచేసినట్టు శ్రీ మంత్రి తెలియజేశారు, వివరాలతో కూడిన ఆ పథకాలను పరిశీలనకు జిల్లా సొసైటీలకు పంపించినట్టు కూడా ఆయన చెప్పారు.

సాంఘిక సంక్షేమ దినోత్సవం

షెడ్యూల్డు తెగులు, బలహీనవర్గాల అభివృద్ధికి తగిన వాతావరణం సృష్టించడానికి వచ్చే జనవరి 10 వ తేదీన "సాంఘిక సంక్షేమ దినోత్సవం" జరపాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు శ్రీ శ్రీరామమూర్తి తెలియజేశారు.

నిన్న వివిధ శాఖల అధికారులతో జరుపు వర్సలు జరిపానని, సాంఘికంగా బలహీన వర్గాలపై తమ దృష్టిని కేంద్రీకరించాలని వారిని కోరినట్టు మంత్రి చెప్పారు. బలహీన వర్గాలకోసం ప్రతి శాఖ కొన్ని కార్యక్రమాలు చేపడుతుందని అన్ని శాఖలలోను ఉత్సవాలు జరుపుకోవాలని ఆయన అన్నారు.

పి. సి. సి. మహిళా విభాగం జిల్లా కన్వీనర్లు శ్రీ వీరమాచనేని ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 6— రాష్ట్ర పి. సి. సి. మహిళా విభాగం జిల్లా కన్వీనర్లుగా తాత్కాలికంగా నిర్ణయిస్తూ పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ వి. వెంకటనారాయణ నేడు ప్రకటన చేశారు.

పి. సి. సి. మహిళా విభాగం రాష్ట్ర కన్వీనర్‌గా శాసనమండలి సభ్యురాలు శ్రీమతి కొండా వార్వతీదేవి నామినేట్ అయ్యారు.

శ్రీకాకుళం: శ్రీమతి రోడ్డజోషి. విశాఖపట్టణం: శ్రీమతి గ్రంధి రోజాకుమారి. తూర్పుగోదావరి: శ్రీమతి కంటిపూడి కమలాదేవి. పశ్చిమ గోదావరి: శ్రీమతి కె. ప్రభావతి. కృష్ణా: శ్రీమతి చెన్నుపాటి విద్య. విజయవాడ: శ్రీమతి కొక్కా రత్నమాల. గుంటూరు: శ్రీమతి శరణు కమలాదేవి. ప్రకాశం: శ్రీమతి తంగుటూరి అన్నపూర్ణమ్మ నెల్లూరు: శ్రీమతి రోజా దమయంతీదేవి.

కడప: శ్రీమతి ఎ. వి. రాజకుమారి. కర్నూలు: శ్రీమతి రామానుజమ్మ. మహబూబ్‌నగర్: శ్రీమతి టి. లక్ష్మీసరోజినీదేవి. మెదక్: శ్రీమతి రెడ్డి రత్నమ్మ. నిజామాబాద్: శ్రీమతి అనందరావు కుంకర్ది. ఆదిలాబాద్: శ్రీమతి కె. వి. మహాదేవమ్మ కరీంనగర్: శ్రీమతి గ్రంధి రాజేశ్వరమ్మ. వరంగల్లు: శ్రీమతి కె. కనకరత్నమ్మ. ఖమ్మం: శ్రీమతి పట్టికొండ్యామలాంబ. నల్లగొండ: శ్రీమతి తమ్మలపాటి యోజనగంధి. హైదరాబాద్: శ్రీమతి కె. శ్రీనమ్మ. హైదరాబాద్ సిటీ శ్రీమతి అనిదా బిల్‌గ్రామి. శ్రీమతి వి. వి. లక్ష్మీరెడ్డి (జాయింట్ కన్వీనర్).

తిరుపతిలో వ్యభిచార గృహాలపై దాడులు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తిరుపతి, డిసెంబరు 6— తిరుపతి పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ వాసుదేవరెడ్డి నాయకత్వాన స్థానిక పోలీసులు ఇక్కడ వ్యభిచార గృహాలపై జరిపిన దాడులలో పెక్కుమంది వ్యభిచారులను పట్టుకొని, వారిని తిరుపతి నుంచి తరిమివేశారు.

పోలీసులు పట్టుపన్న ఈ వ్యభిచారులలో చాలమంది కోస్తా జిల్లాలలోని పట్టణ ప్రాంతాలకు చెందినవారు అని వారు తిరుపతికి వచ్చి లాభసాటిగా వుండే ఈ వృత్తిని చేపట్టినట్టు చెప్పబడుతున్నది.

పోలీసులు వీరందరిని తరిమివేసినందుకు స్థానిక ప్రజలు వారికి అభినందనలు తెలిపారు.

ప్రముఖ యాత్రా స్థలంగా పేరు పొందిన తిరుపతి పట్టణం చోరీ నేరాలు చేయడానికి అలవాటుపడిన పరాయి ప్రాంతాలకు చెందిన నేరస్తుల దృష్టిని బాగా ఆకర్షిస్తున్నది.

చోరీ నేరాలు చేయడానికి ఇది అన్ని విధాల తగినచోటు అని వారందరు భావించి, ఇక్కడకు చేరుకున్నట్లు తెలుస్తున్నది.

సెంట్రల్ క్రైం స్టేషన్ పోలీసు అధికారులు ఇటీవల ఇక్కడ ఘనా దొంగలుగా పేరుపొందిన నలుగురు నేరస్తులు అబ్బులే ఎహెం అనేవంద్రశేఖరరెడ్డి, అంజనేయులు, దేవరాజ్, మల్లికార్జునాచారి అనువారలను పట్టుకొని, వారివద్దనుంచి 25 వేల రూపాయల విలువచేసే చోరీ సొత్తును స్వాధీనంచేసుకొనడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. పోలీసులకు పట్టుబడిన ఈ నలుగురు నేరస్తులు వివిధ ప్రాంతాలలో చోరీ నేరాలు చేశారని తిరుపతి, పాకాల చంద్రగిరి ప్రాంతాలలో ఇళ్ళ దొంగతనాలు జరగడానికి వీరే బాధ్యులని తెలుస్తున్నది. పోలీసులు ఈ దాడులకు చాల జాగ్రత్తగాను, ప్రశాంతంగాను నిర్వహించినట్టు డి. ఎస్. పి. శ్రీ వాసుదేవరెడ్డి విలేకరులకు చెప్పారు.

డాక్టర్ కె. హెచ్. స్కాట్‌కు ఎస్. వి. యూనివర్శిటీ సిండికేట్ కృతజ్ఞతలు

గత నెల 28న జరిగిన తిరుపతి ఎస్. వి. యూనివర్శిటీ సిండికేట్ సమావేశం చెన్నపాటు పేరిట ఒక బంగారు పతకం, నాలుగు బహుమతుల ఏర్పాటుకై డాక్టర్ కె. హెచ్. స్కాట్ (అమెరికా) యిచ్చిన రూ. 10 800 విలువ చేసే విరాళాన్ని అంగీకరిస్తూ అయనకు కృతజ్ఞతలు తెలిపింది ఈ యూనివర్శిటీ చరిత్రలో ఒక దాతనుంచి ఇంత మొత్తం విరాళంగా రావడం ఇదే ప్రథమం.

ఇరవైకోట్ల వ్యయంతో తలపెట్టిన వచ్చేమ ఘాట్ అభివృద్ధి పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ఆమోదించినట్టు తిరువేంద్రం వార్త.

విజయవాడ విశేషాలు

పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులు

పేరుప్పుడు ఇంటర్ చదివాలంటే 'ఎట్నం పోవాలి. మన వల్ల ఎక్కడ కుదుటుంది" అనుకునేవారు గ్రామాలలో. ఇప్పుడలా కాదుంతా ఇంటరే చాల గ్రామాలకు వెళ్ళింది. పెద్ద గ్రామాలవంటి చాల పట్టణాలకు పోస్ట్‌గ్రాడ్యుయేట్ కోర్సులుకూడా వచ్చివెళ్ళాయి. మంచిదే.

అయితే నగరంవంటి విజయవాడలోని విద్యార్థులు పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సు చదివాలని ఉబలాటం కలిగితే రైలు ఎక్కక తప్పదు లేదు ఆటోటికాయేసు జూనియర్ కాలేజీలు, డిగ్రీ కాలేజీలు పెరిగిపోతున్నాయి. దానితో పాటు చదువుకునే విద్యార్థుల సంఖ్య పెరుగుతున్నది. అయితే, బయటికెళ్ళి చదవలేనివారు, గ్రాడ్యుయేషన్‌తో ఆగిపోవలసివస్తున్నది.

ఆ సమస్య ఇదిగో వచ్చేస్తుంది. పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సు గవర్నమెంటు కాలేజీలకిమన్నారు. అక్కడక్కడా వత్తిళ్ళలో ఈ సంవత్సరమే సంభవంఅనికూడా ఆశాభావ ప్రకటనలు వెలువడ్డాయి. ఈ ఏడాది అప్పుడే డిసెంబరు కూడా గడిచేపోతున్నది. ఆశ లేదు.

కాని వచ్చే సంవత్సరానికి కూడా ఈ ఆశ నెరవేరుతుందనే నమ్మకం లేదు.

ఇందుకు కారణం పట్టణంలోని పెద్దలకుకాని, ప్రయివేటు విద్యా సంస్థలకుకాని ఆసక్తి లేకపోవడమే. ఎవరి కారణాలు వారికి వుండడంవల్ల, ప్రయివేటు కాలేజీలు పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సు పెట్టడానికి ముందుకు రాలేదు. ఇక మిగిలింది ప్రభుత్వ కళాశాల.

రాజులు మారినా, రత్నాలు మారినా, ప్రిన్సిపాల్స్ మారినా, విద్యార్థులు అధ్యాపకులుగా తిరిగి అక్కడే ఉద్యోగానికి వచ్చిన కానుమాత్రం మారనంటుంది ఆ కాలేజి అత్య ఒక శరీరాన్ని విడిచి మరొక శరీరాన్ని ధరించినట్టు. కాలేజిలోని పాకలు కప్పులుమారుస్తుంటాయి కాని, రూపం మార్చి ఏ భవంతుగానో వెడదామనే ఆసక్తి బాటికి వుండదు.

ఇలాంటి కాలేజి మిగిలింది పోస్ట్‌గ్రాడ్యుయేట్ కోర్సులు పెట్టడానికి. ముందు. అక్కడ నుంచి ఇంటర్మీడియెట్ కోర్సులు గాంధి మునిసిపల్ హైస్కూలుకు వెళ్ళాలన్నారు. అటు నలిగి ఇటు నలిగి హైస్కూ కదిలితే బాలు అనే దశలోకి వచ్చింది తరలింపు కార్యక్రమం.

కాని గవర్నమెంటు కాలేజిలో పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులు పెట్టడానికి సామానుగట్రా కొనాలిగదా! డబ్బెక్కడిది? ప్రయివేటు కాలేజి అయితే, ఏ దాతో విరాళమిచ్చేస్తాడు. పెత్తనం వుంటుందికదాని. గవర్నమెంటు కాలేజిలో ఏముంటుంది? డబ్బు మనది. పెత్తనం ప్రిన్సిపాల్‌ది. అయితే, మనకెందుకులే అని ఎవరిమట్టుకు వారు గమ్మున కూర్చుంటారు. (ప్రభుత్వం కాలేజికి ఒక సలహా సంఘం ఏర్పాటుచేసి పౌరులకు నిర్వహణలో ప్రాతినిధ్యం కల్పిస్తే ఈ లోటు కనిపించదేమో!)

మరి ప్రభుత్వం స్వయంగా డబ్బు ఖర్చుపెట్టి విజయవాడలో పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులు ఏ

సి. బి. ఐ. నివేదికపై రాజీ ప్రతిపాదన: భిన్న వైఖరుల కారణంగా తిరిగి చర్చలు

న్యూఢిల్లీ, డిసెంబరు 5— రైలు ప్రమాదానికి కారణాలు తెలుసుకోవటానికి పార్లమెంటు సభ్యులు, జూనియర్ అధికారులపై దాఖలైన విచారణలపైన, మంత్రులు, సీనియర్ అధికారులను విడిచిపుచ్చవలసిన అవసరం మాత్రమే కాదు సంతృప్తి చెందగలమని శ్రీ మిశ్రా అన్నారు.

సోషలిస్టు నాయకుడు శ్రీ మధులిమాయే మాట్లాడుతూ, సి. బి. ఐ. నుంచి శాస్త్రీయ నివేదికలు ప్రధానంగా అందినట్టు రాజీనామా మంత్రి శ్రీ డి. పి. కర్మోపాధ్యాయ 1974 సెప్టెంబరు 30వ తేదీన తమకు లేఖ వ్రాశారని, ఇవన్నీ అందనివ్వటమే, నివేదికను పార్లమెంటులో సమర్పించాలన్న కోరికను విచారణకు సాధ్యపడకుండేదని చెప్పారు.

చెకోస్లావాకియా ప్రధాని డాక్టర్ లుబోమిర్ స్ట్రౌగల్ న్యూఢిల్లీలో రాష్ట్రపతి ఫఖరుద్దీన్ అలీ అహమ్మద్‌ను కలుసుకున్నప్పటి ఫొటో

శంబల్‌పూర్‌లో పోలీసు కాల్పులు

ఒరిస్సా ముఖ్యమంత్రి సభపై రాళ్ళు విసురుతున్న గుంపును చెదరగొట్టే నిమిత్తం

కటక్, డిసెంబరు 5— శంబల్‌పూర్‌లో నిన్న ముఖ్యమంత్రి శ్రీమతి నందినీ సత్పథి బహిరంగ సభ నంచర్యలా రాళ్ళు విసరుతున్న దౌర్జన్యపూరితులైన గుంపును చెదరగొట్టేందుకు పోలీసులు దాష్టవాయువు ప్రయోగించి. లాఠీచార్జీ చేశారు. రెండు రౌండ్లు కాల్పులు కూడా జరిపారు.

కాల్పులలో ఎవరికీ గాయాలు తగలలేదని జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ నీలం కాన్ మహంతీ యు ఎన్.ఐ విలేకరికి చెప్పారు.

గంగాధర్ మహర్ కాలేజి ఆవరణ చుట్టుప్రక్కల తిరిగి ఉత్తర్వు నిషేధిత పరుకు 144 వ సెక్షన్ అమలులోనిదాని కాలేజిని మూసివేశారు. పరిసరాలలో విద్యా ఉద్ధ అశాంతి ఉత్పన్నమైనది.

శ్రీమతి సత్పథి సభాస్థలం నుంచి వెళ్ళిపోయినతర్వాత కూడా రాళ్ళు విసరడం కొనసాగిందని, అప్పుడు పోలీసులు గుంపుపై ముఖ్యంగా విద్యార్థులపై లాఠీచార్జి జరిపి తరిమివేశారని శ్రీ మహంతి చెప్పారు.

న్యూఢిల్లీ, డిసెంబరు 5— రిటయిర్డ్ రైల్వే సిబ్బంది సంఘాలు రైలు ప్రమాదాలపై సి. బి. ఐ. నివేదికను పార్లమెంటు సమర్పించాలన్న అంశం గురించి మాకు బాగా తెలుసు. ఇప్పుడు సంఘర్షణ. మేము ప్రభుత్వం చేసిన రాజీ ప్రతిపాదన అనంతరం కూడా కొనసాగుతూనే వున్నది.

రహస్య పద్ధతిలో పరిశీలించగలమన్న హామీతో ఉపసంహరించుకుంటే. నివేదికను చూపించడానికి ప్రభుత్వం తన సంసిద్ధతను నేటి సాయంత్రం పార్లమెంటు సభలు సభలలోని ప్రతినిధులకు నాయకులు సభాధ్యక్షులతో సమావేశం జరిపినపుడు అధికారికంగా తెలియజేసినది.

ఈ సమావేశాలలో ప్రతిపక్షాల నాయకులు పెన్షన్ పథకాలు కోరడంలో, ఉద్యోగం సాధ్యంకాలేదు. సి. బి. ఐ. నివేదికకాక, వ్యాధీనం చేసుకున్న అన్నివిధాలా తమకు తమకు చూపించాలని. అప్పుడే తాము చెప్పు గురించి సరైన నిర్ణయానికి రాగలమని తాము ప్రతిపక్షనాయకులు పేర్కొన్నారు

సంస్థా కాంగ్రెసు నాయకుడు శ్రీ ఎస్. ఎస్. మిశ్రా పత్రికలతో మాట్లాడుతూ, తనకు అందిన సమాచారాన్ని అనుసరించి, శ్రీ సెప్పుల కేసులో సి. బి. ఐ. నివేదిక బహిరంగ అనేకం వున్నట్లు చెప్పారు. సి. బి. ఐ. 180 ప్రశ్నలను సంధించి చేసుకున్నదని. ఇవన్నీ తమకు ఇవ్వనప్పుడు ఒక నిర్ణయానికి రావడం ఎలా సాధ్యమవుతుందని ఆయన ప్రశ్నించారు.

సి. బి. ఐ. కి అప్పగించిన దాఖలను కూడా తాము తెలుసుకోవలసి వున్నదని. పార్లమెంటు సభ్యులు, జూనియర్ అధికారులపై దాఖలైన విచారణలపైన, మంత్రులు, సీనియర్ అధికారులను విడిచిపుచ్చవలసిన అవసరం మాత్రమే కాదు సంతృప్తి చెందగలమని శ్రీ మిశ్రా అన్నారు.

కాంగ్రెసు నుంచి శ్రీ తుల్‌మోహన్ బహిష్కరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 5— రైలు ప్రమాదాల సంఘటనలపై ప్రధాన పాత్ర వున్న శ్రీ తుల్‌మోహన్ రామును కాంగ్రెసు సభ్యత్వం నుంచి బహిష్కరించారు.

ప్రధాని, ఇతర అగ్ర నాయకులతో చర్చల తరువాత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బరువా ఈ నిర్ణయానికి వచ్చారు.

పంచదార పరిశ్రమ జాతీయకరణ

ప్రధానికి ఎం. పి. ల మెమొరాండం

న్యూఢిల్లీ, డిసెంబర్ 6— పంచదార పరిశ్రమను వెంటనే జాతీయం చేయాలని పార్లమెంటు సభ్యుల ప్రతినిధివర్గం నేడు ప్రధానిని కోరింది.

ప్రధానికి సమర్పించిన మెమొరాండంపై వివిధ పార్టీలకు చెందిన 250 మంది పార్లమెంటు సభ్యులు సంతకాలు చేశారని. అఖిల భారత చెరకు ఉత్పత్తిదారుల సంఘం కార్యదర్శి శ్రీ డి. కె. పాండా తెలిపారు.

చెరకు ధర క్వింటాల్‌కు కనీసం 17.50 రూపాయలు ఉండాలని కోరారు.

చింతలపల్లి గ్రామంలో మూడు ఇళ్ళపై దాడులు

ఒకని మృతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 6— కర్నూలు జిల్లా చింతలపల్లి గ్రామంలో మొన్న 70 మంది వ్యక్తులు సాయుధులై, రాళ్ళతో తన ఇంటిపై దాడిచేసిన ఫలితంగా గాయాలు తలిగినట్టు అంబటి అంకిరెడ్డి అను వ్యక్తి ఫిర్యాదు చేశాడు.

అదే సమయంలో అదే గ్రామానికి చెందిన కొప్పుల అంజేలమ్మ అను మహిళ, శేషశంకర్ రెడ్డి, మరి కొందరు తన ఇంటిపై దాడులలోను రాళ్ళతోను దాడిచేసిన ఫలితంగా వ్యవసాయం కూలి మరణించినట్టు పోలీసులకు ఫిర్యాదుచేశారు.

అదే గ్రామ సర్పంచ్ వెంకటకొండా రెడ్డి, మరి కొందరు తలని శేషశంకర్ రెడ్డి ఇంటిపై దాడిచేసి నగలు, బట్టలు, ఆహార పదార్థాలు మొత్తం 20 వేల రూపాయలకు దోచుకుపోయినట్టు ఆ ఫిర్యాదులో వున్నది.

పార్టీలకు కంపెనీల విరాళాలపై నిషేధం రద్దు

—కేంద్ర మంత్రివర్గం నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబరు 5— రాజకీయ పక్షాలకు కంపెనీల విరాళాలపై ఒకేదాన్ని తొలగించాలని కేంద్ర మంత్రివర్గం నేడు నిర్ణయించింది. విరాళాలపై పరిమితిని పెంచాలని కూడా అది నిర్ణయించింది.

ఈ మేరకు కంపెనీల చట్టానికి సవరణ బిల్లును పార్లమెంటు వచ్చే సమావేశంలో ప్రతిపాదిస్తారు.

పార్లమెంటు ప్రస్తుత సమావేశం డిసెంబరు 20 వ తేదీలో ముగియనున్నందున, ఈ సమావేశంలోనే బిల్లు తేవడం సాధ్యం కాదని అభిప్రాయపడ్డారు.

1967 సాధారణ ఎన్నికల అనంతరం, కంపెనీల విరాళాలపై నిషేధం విధించారు. అప్పటికి, ఒక కంపెనీ 25 వేల రూపాయలు లేక మూడు సంవత్సరాల సరాసరి నికర లాభాలలో బదు శాతం, ఏది ఎక్కువైతే అది, రాజకీయ పక్షాలకు విరాళం ఇవ్వడానికి వీలు వుండేది.

ప్రస్తుతం తలపెట్టిన సవరణను అనుసరించి, 50 వేల లేక మూడు సంవత్సరాల సరాసరి నికరలాభాలలో అయిదు శాతం విరాళంగా ఇవ్వవచ్చు

ప్రభుత్వ కంపెనీలు విరాళాలు ఇవ్వడంపై నిషేధం విధించాలని మంత్రివర్గం నిశ్చయించింది.

ప్రత్యక్ష పన్నులపై వాంఛూ సంఘం నివేదిక సమర్పించినప్పటినుంచి విరాళాలపై నిషేధం తొలగించి ప్రతిపాదన మరికొన్నిటిలో వున్నది. ఈ విధంగా నిషేధం తొలగించాలనే కాక, ఎన్నికల ఖర్చులు, జనాన్‌లలోపల ఎన్నికల ఖర్చుకు రాజకీయపార్టీలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయాలని కూడా సంఘం సూచించింది.

అయితే రెండవ ప్రతిపాదనపై ప్రభుత్వం ఇంకా ఎట్టి నిర్ణయం గైకొనలేదు. అలాంటి నిర్ణయంవల్ల రాగల పరిణామాలను ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

మహదేవ్ ముఖర్జీ అరెస్టు

ప్రముఖ నక్సలైట్ నాయకుడు

గౌహతి, నవంబరు 5— శ్రీ బారు మజుందార్‌కు అరుపారి నాయకుడుగా పేర్కొనబడుతున్న ప్రముఖ నక్సలైట్ శ్రీ మహదేవ్ ముఖర్జీని నేడు షిల్లాంగులో ఒక రహస్యప్రదేశంలో వుండగా అరెస్టు చేశారు. పశ్చిమబెంగాల్ పోలీసుల ఆధ్వర్యంలో ఈ అరెస్టు జరిగింది.

సిద్దిపేటలో కవితా సంపుటి

ఆవిష్కరణ

సిద్దిపేట, డిసెంబరు 6— ఇటీవల మరణించిన జిల్లా సిద్దిపేట గవర్నమెంట్ హైస్కూల్ హాలులో మంగళవారం ప్రముఖ కవితా సంపుటి "కిటికీ" రాలేశ ప్రిన్సిపాల్ శ్రీ బి. సూర్యనారాయణ ఆధ్యక్షతన శ్రీ కె. సి. రెడ్డి ఆవిష్కరించారు. శ్రీ కె. రామారావు స్వాగతం పలికారు. శ్రీ దేవి ప్రియ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

"కిటికీ" కవులు శ్రీ నందిని సిద్ధారెడ్డి, శ్రీ కందుకూరి శ్రీరాములు, శ్రీ తక్కెళ్ళపల్లి రాజేశ్వర్, శ్రీ పి. రామారావు, శ్రీ పి. రామారావు, శ్రీ పి. రామారావు

ప్రతి నిల్వల కొనుగోలుకై సత్వర చర్యలకు విజ్ఞప్తి

విజయవాడ, డిసెంబరు 6— మొన్న గుంటూరు శ్రీ నడింపల్లి నరసింహారావు వంటుడు గృహంలో భారతీయ లోక్‌దళ్ రాష్ట్రశాఖ కార్యవర్గ సమావేశం జరిగింది. శ్రీ గొను లచ్చన్న అధ్యక్షత వహించారు.

గుత్త పెట్టబడిదారులైన వర్తకులు మిల్లుల యజమానుల ఒత్తిడికి లొంగి, దీనియావసరాలకు మించి హెచ్చు మొత్తాలలో వ్రత్తిని దిగుమతి చేసుకొని, పరపతి స్థంభన పథకంద్వారా శీఘ్రగతిని సెంపాందుతున్న దేశీయ వ్రత్తి ఉత్పత్తిదార్లపై ఒక్కసారిగా దాడిచెప్పి కొట్టినట్టు శేంద్ర ప్రభుత్వంవల్ల వీరు లలోపణచేస్తూ, వెనువెంటనే వ్రత్తి ఉత్పత్తిదార్లతో సంప్రతించి, కొత్తధరకు గిట్టుబాటు ధరను నిర్ణయించి, కాటన్ కార్పొరేషన్ ద్వారా నరసరావుపేటలో కొనుగోలు చేయించవలసిందిగా సమావేశం ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించినది.

గ్రామాలలో స్వీయావసరాలకు వాడుకొనే దాన్యం మరపట్టి-వడంపై ఇటీవల ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులు. రైతాంగంపై ప్రభుత్వం జారీచేసిన ఇతర ఉత్తర్వులు. రైతాంగంపై కక్షసాధింపు చర్యలు అనాలోచితంగా పుట్టుట వీరు అభిప్రాయపడుతూ, దీనిని వెనువెంటనే ఉపసంహరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

స్థానికావసరాలకు 40 శాతం పోను, మిగిలిన లెవీ ధాన్యాన్ని మార్కెటు వెళ్లవలకు తరలించవలసిందిగా ప్రభుత్వానికి సూచించినది.

శిస్తులు, పన్నులు, ఎరువులు, క్రిమిసంహారక మందులు మొదలైన వాటి ధరలను పెంచివేసిన ప్రభుత్వం ఉత్పత్తి వ్యయాన్ని దృష్టిలో పెట్టుకొనకుండా "లెవీ ధాన్యం ధరను నిర్ణయించడం అన్యాయం అని, కనీసం రాష్ట్ర ప్రభుత్వమైనా స్థానిక పరిస్థితుల దృష్ట్యా కేంద్రం నిర్ణయించిన ధరలను సవరించవలెనని. గత సంవత్సరంకంటె, లెవీ పరిమాణాన్ని పెంచడం మరింత అన్యాయం అని. పెంచిన లెవీ పరిమాణాన్ని తగ్గించవలెనని కూడా వీరు ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

పాయంత్రం గుంటూరు ప్రకాశం చౌక్‌లో భారతీయ లోక్‌దళ్ ఆధ్వర్యాన బహిరంగసభ జరిగినది. శ్రీ నడింపల్లి నరసింహారావు వంటుడు అధ్యక్షత వహించారు. శ్రీ వావిలాల విశ్వేశ్వరరావు స్వాగతం పలికారు. శ్రీయుతులు గొను లచ్చన్న, వి. గోవిందరావు, వి. వెంకటేశ్వరరెడ్డి, కె. కోటిలింగేశ్వరరావు, యుల మంచిలి శేషాచి, శ్రీరామమూర్తి ప్రభృతులు ప్రసంగించారు. శ్రీ జి. రాధాకృష్ణమూర్తి వందనసమర్పణం చేశారు.

సక్సలైట్ ఖైదీ మృతిపై న్యాయ విచారణ

రాష్ట్ర పౌరహక్కుల సంఘ ప్రధాన కార్యదర్శి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 6—రాజమండ్రి జైలులో గత నవంబరు 24వ తేదీన గుండె పోటు వలన తనిపోయిన నక్సలైట్ ఖైదీ వకగాని రామచలు మృతిపై విచారణ జరపడానికి న్యాయమూర్తులతో ఒక కమిటి వేయాలని రాష్ట్ర పౌరహక్కుల సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. వెంకటేశ్వర్లు నిన్న ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

నిన్న చేసిన వ్రకటనలో గుండెపోటు వెల్లడవటంలో ఆ ఖైదీకి తగిన వైద్యసహాయం చేయనందువల్ల అతను చనిపోయినట్టు శ్రీ వెంకటేశ్వర్లు విమర్శించారు.

కిష్టాగౌడ్, భూమయ్యల ఉరిశిక్షల రద్దుకు విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 6—మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ సభ్యులు కిష్టాగౌడ్, భూమయ్యలను ఉరితీయరాదని రాష్ట్ర పౌరహక్కుల సంఘం వారుకుల ప్రధానిని, ముఖ్యమంత్రిని కోరారు.

సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి శ్రీ రాజకొండ విశ్వనాథశాస్త్రి నిన్న విలేకరుల సమావేశంలో ఈ విజ్ఞప్తిచేస్తూ, స్వాతంత్ర్యానంతరం ఏ రాజకీయ ఖైదీకి ఉరిశిక్ష అమలుపరచలేదన్న విషయాన్ని గుర్తుకు తెచ్చారు.

గత నెల 26వ తేదీన వారికి అమలు జేయవలసివున్న ఉరిశిక్షను తాయిదా వేయడంలో ముఖ్యమంత్రి తీసుకున్న చొరవను వారు అభినందించారు.

అదిలాబాద్‌జిల్లా, అసిపాబాద్ తాలూకా తాలి గోయగూడ్ గ్రామంలో 1970 ఏప్రిల్ 24వ తేదీన స్థానిక భూస్వాములను హత్యచేయడంలో వారున్నారన్న ఆరోపణపై జిల్లా సెషన్స్‌కోర్టు వారికి విధించిన ఉరిశిక్షను హైకోర్టు తాయిదావేసింది.

ఎర్రవం దాను సికింద్రాబాద్ జైలులో వున్నాడు.

శ్రీ పట్నాయక్ ఉరిశిక్ష రద్దు నిర్ణయం

ప్రముఖ నక్సలైట్ నాయకుడు శ్రీ నాగభూషణం పట్నాయక్‌కు ఉరిశిక్ష నుంచి తప్పిస్తూ సంవత్సరం క్రింటె నిర్ణయించినట్టు ప్రముఖ రచయిత శ్రీ రాజకొండ విశ్వనాథశాస్త్రి మొన్న ఇక్కడ వ్రకటించారు. ప్రజ-విధులకు తెలియజేశారు.

మన రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన వున్న కాలంలో కేంద్ర మంత్రిమండలి ఈ నిర్ణయం తీసుకున్నదని ఆయన పేర్కొన్నారు.

పట్నాయక్ ఉరిశిక్ష రద్దుచేయాలని ఆయన భార్య రాష్ట్రపతికి వినతిపత్రం సమర్పించిన విషయం పాఠకులకు విదితమే.

వ్యవసాయ విశ్వ విద్యాలయంలో మెట్టసాగు కోర్సులు

హైదరాబాద్, డిసెంబరు 6 — రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం అంతర్జాతీయ సహకార పరిశోధన సంస్థ తోడ్పాటుతో 5000 ఎకరాలలో మెట్ట వ్యవసాయ క్షేత్రాన్ని ఏర్పాటుచేస్తున్నదని యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డా॥ కె. కృష్ణారావు తెలిపారు.

అయిదువేల ఎకరాలలో ఏర్పాటయ్యే మెట్ట వ్యవసాయ క్షేత్రం ప్రపంచంలోనే ప్రముఖ స్థానం సహంపొందగలదని ఆయన అన్నారు.

ఈ యూనివర్శిటీలోని విద్యార్థులకు మెట్టసాగు పద్ధతులగురించి బగ్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని డాక్టర్ రావు పేర్కొన్నారు.

విద్యుచ్ఛక్తిబోర్డు అధ్యక్షునికి ఉద్యోగుల నాయకుని విజ్ఞప్తి

హైదరాబాద్, డిసెంబరు 6—ఉద్యోగుల కోర్కెలను సంబంధించి విద్యుచ్ఛక్తిబోర్డు అధ్యక్షులు వైకుంఠ విద్యుచ్ఛక్తిబోర్డు వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ అబ్దుల్‌కరీమ్ ఒక ప్రకటనలో విలేరులకు వ్యక్తంచేశారు. కొత్తగా విద్యుదీకరణ చేసిన గ్రామాలు, కాలనీలలో సర్వీసుల పనులు పనిచేయించేందుకు కొత్త సిబ్బందిని నియమించాలని కార్మికులు కోరుతున్నారని శ్రీ కరీమ్ చెప్పారు.

సిబ్బంది వ్యవస్థను పటిష్టంచేసి వ్యవహారం కోర్టు, సెక్షన్ ప్రాతిపదికన కౌన్సిలులు ఏర్పరుస్తారని అయన అన్నారు.

హైదరాబాద్ జిల్లాలోని పటంచెరువు వద్ద పార్టికల్‌బోర్డు మాన్యుఫాక్చరింగ్ యూనిట్ శంకుస్థాపనోత్సవానికి అధ్యక్షత వహించిన ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావును, శంకుస్థాపనచేసిన పరిశ్రమల మంత్రి శ్రీ పి. జనారెడ్డిని ఫొటోలో చూడవచ్చు.

ఖమ్మంలో పాల ప్రాజెక్టు

—మరి రెండేళ్ళలో పూర్తికాగలదట

గొల్లపూడి, డిసెంబరు 6 — ఇక్కడికి శ్రీ కె. ఎస్. రాజన్ నిన్న రాత్రి ఇక్కడకు వచ్చినప్పుడు రైల్వే వినియోగదారుల కమిటీ తరపున శ్రీ పి. నరసింహారావు ఒక మెమొరాండం సమర్పించారు. రద్దుచేసిన పూరీ ప్యాసింజరు రైలు వేళలో సికిందరాబాద్-విజయవాడల మధ్య ఒక ప్యాసింజరు రైలును ప్రవేశపెట్టడంకాని, ఎర్రాదలం, డోర్నకల్లు జంక్షన్ మధ్య తిరిగే ప్యాసింజరు రైళ్ళను విజయవాడ, భద్రాచలం వరకు పొడిగించడంకాని చేయాలని ఆ వినతిపత్రంలో కోరారు. అందు వల్ల మధ్య స్టేషన్లనుంచి ప్రయాణికులకు సౌకర్యం కలుగుతుందని ఆ పత్రంలో తెలియజేశారు. ఖమ్మం స్టేషన్‌లోని గుర్రపు పెద్దును విస్తరించవలసిందిగా కూడా శ్రీ నరసింహారావు కోరారు.

ఖమ్మంలో మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర మహాసభ

జనవరి 10 నుంచి 12వ తేదీ వరకు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఖమ్మం, డిసెంబర్ 6—వచ్చే జనవరి 12వ తేదీనుంచి 12వ తేదివరకు ఇక్కడ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ 15వ రాష్ట్ర వార్షిక మహాసభ జరుగుతుంది.

ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు 11వ తేదీన సభను ప్రారంభిస్తారు. డాక్టర్ ఎ. కె. నిన్న సభకు హాజరవుతారు. వైద్య శాఖ డైరెక్టర్ డాక్టర్ ఎస్. ఆర్. వి. స్వామి సభను ప్రారంభిస్తారు.

డాక్టర్ ఎల్లాప్రగడ సుబ్బారావు స్మారకోపన్యాసం జరుగుతుంది. డాక్టర్ రాజా రామమోహనరెడ్డి ప్రసంగిస్తారు.

డాక్టర్ జయచంద్రరెడ్డి ప్రసంగిస్తారు. డాక్టర్ జయచంద్రరెడ్డి అధ్యక్షతన శ్రీ వై. రాధాకృష్ణ అధ్యక్షత వహిస్తారు. కార్యదర్శిగా డాక్టర్ ఎస్. అప్పారావులో స్వాగత సంఘం ఏర్పడింది.

సభ నిర్వహణకు విస్తృతమైన ఏర్పాట్లు జరుగుతున్నాయి.

రైతులకు ఋణాలు

ఖమ్మం, డిసెంబరు 6—

రాబి పంటకాలంలో రైతులకు స్వల్పకాలిక ఋణాలకింద ఖమ్మం కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు 5 లక్షల 36 వేల రూపాయల ఆప్పులు ఇచ్చింది.

ఈ మొత్తాన్ని బిలాలక్టర్ శ్రీ పి. వి. ఆర్. కె. ప్రసాద్ 372 మందికి అందజేశారు.

తిరుమలాయపాలెం సమితి దోసులబండ గ్రామంలో జరిగిన ఈ సభలో జిల్లా కోఆపరేటివ్ అపెక్స్ మహమ్మద్ అలీ ప్రసంగిస్తూ సెంట్రల్ కో ఆపరేటివ్ బ్యాంకులు రైతులకు చేస్తున్న ఋణసహాయాన్ని వివరించారు.

జిల్లా కలెక్టరీ ప్రసంగిస్తూ రైతులు ఋణాలను సద్వినియోగపరచుకోవలసిందిగా కోరారు.

ఖమ్మంలో పశుగణాభివృద్ధి పథకానికి 4.68 లక్షలు

ప్రభుత్వం మంజూరుచేసినట్టు ఖమ్మంజిల్లా కలెక్టర్ వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఖమ్మం, డిసెంబరు 6—ఖమ్మంజిల్లాకు పశుగణాభివృద్ధి పథకం ఖరారుచేసి రాష్ట్రప్రభుత్వం మంజూరు చేసినట్టు కలెక్టర్ శ్రీ పి.వి. ఆర్. కె. ప్రసాద్ మొన్న ఇక్కడ విలేకరులకు తెలియజేశారు.

ఈ సంవత్సరం అమలుజరిపే ఈ పథకానికి 4.68 లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరుచేసినట్టు ఆయన చెప్పారు. 50 వేల దేశీయుకోళ్ళ పిల్లలను అభివృద్ధి చేయడం ఈ పథకం లక్ష్యం. ఈ పథకం ఖమ్మం, తిరుమలాయపాలెం, మధిర, కల్లూరు, అశ్వారావుపేట, కొత్తగూడెం, ఇల్లందు సమితులలో అమలుజరుపుతారు.

ఈ పథకం నిర్వహణకు పశుగణాభివృద్ధి శాఖ అసిస్టెంటు డైరెక్టర్, ఇద్దరు అసిస్టెంట్లు పనిచేస్తారు. 40 వేల రూపాయలు వ్యయంచేసి వాటిలోగల సమీప పశువైద్య కేంద్రాలను గిరిజనాభివృద్ధి సమితులైన అశ్వారావుపేట, భద్రాచలం, కొత్తపల్లి, బయ్యారం, గుండాలలో ఏర్పాటుకు శాఖా ప్రధానులు మంజూరుచేసినట్టు కలెక్టర్ తెలియజేశారు.

దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌కు విజ్ఞప్తి

ఖమ్మం, డిసెంబరు 6—

దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ కొండా బాలకోటేశ్వరరావు ప్రభృతులు కూడా సభలో ఉపన్యసించారు.

ఖమ్మం జిల్లాలో గిరిజన సంక్షేమ కార్యక్రమాలు

70 లక్షలు కేటాయింపు : మంత్రి శ్రీ భాట్టం వెలడి

భద్రాచలం, డిసెంబరు 6— ఖమ్మం జిల్లాలో గిరిజన సంక్షేమ కార్యక్రమాలకు 70 లక్షల రూపాయలు మంజూరు చేసినట్టు సాంఘిక సంక్షేమశాఖ మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి మొన్న ఇక్కడ చెప్పారు.

సమగ్ర గిరిజన సంక్షేమ పథకానికి తోడు, బూర్గంపాడు సమితిలో క్లస్టర్ బోర్-వెల్ పథకాన్ని పరిశీలించడం జరుగుతుందని మంత్రి విలేకరులతో ప్రసంగిస్తూ తెలియజేశారు. బూర్గంపాడులో వదిలక్షల వ్యయం కాగల క్లస్టర్ పథకాన్ని గ్రామీణ విద్యుదీకరణ సంస్థ త్వరలోనే చేపట్టనున్నదని శ్రీ భాట్టం చెప్పారు.

తాళ్ళపూడి మిల్లులో 378 క్వింటాళ్ళ ధాన్యం, బియ్యం పట్టివేత

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కొవ్వూరు, డిసెంబరు 7— ఇక్కడకు సమీపాన తాళ్ళపూడిలో ఒక రైస్‌మిల్లును వినతిచేసి కొవ్వూరు రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ సి.హెచ్. లక్ష్మీనారాయణుడు, 15 వేల విలువైన 308 క్వింటాళ్ళ ధాన్యం, 70 క్వింటాళ్ళ బియ్యం స్టాక్ కంటె ఎక్కువగా ఉండడంవలన ఇటీవల పట్టుకొన్నారు.

పోలవరం నుంచి కొవ్వూరువైపు అయిదు ఎడ్లబళ్ళమీద దొంగతనంగా రవాణా అవుతున్న 50 బస్తాల ధాన్యం కూడా పట్టుబడినవి.

తహసీల్దార్ శ్రీ వి. సూర్యనారాయణమూర్తి తదితరులతో సహకరించారు.

శ్రీశైలంలో రాష్ట్ర స్టాంపు వెండర్ల సభ

మార్కాపురం, డిసెంబరు 6— ఆంధ్రప్రదేశ్ స్టాంపు వెండర్స్ మహాసభ శ్రీశైలం అన్యోన్య అన్నసత్రంలో 15వ తేదీ సాయంత్రం మూడు గంటలకు జిల్లా రిజిస్ట్రార్ శ్రీ ఆనందపాల అధ్యక్షతన జరుగనున్నది.

ప్రకాశంజిల్లా మార్కాపురానికి చెందిన శ్రీ గ్రంథి సత్యనారాయణ, శ్రీ అలవల వెంకటయ్య, బ్రహ్మాణ్యం కన్వీనర్లుగా ఇందు కొసం చురుకుగా సన్నాహాలను కొనసాగిస్తున్నారు.

మహాసభకు వచ్చేవారికి భోజనం, వసతులను ఉచితంగా సమకూరుస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ప్రయోగపరచిన స్టాంపు వెండర్లను తొలగించి సబ్-రిజిస్ట్రార్లు, అధికారుల ద్వారానే స్టాంపులను అమ్మివున్న పద్ధతిని ఎత్తివేసి పరిస్థితులను మహాసభలో చర్చించి తగు నిర్ణయాలను తీసుకొంటారు.

శ్రీకాకుళంలో విద్యుత్ సిబ్బంది నాయకుని వర్ధంతి

శ్రీకాకుళం, డిసెంబరు 6—విద్యుత్ ఉద్యోగుల నాయకులు శ్రీ ఎస్. ఎ. ఎస్. కామేశ్వరరావు ప్రథమ వర్ధంతిసభ ఇటీవల ఇక్కడ జరిగింది.

ఉపయం సభ శ్రీ కె. ఎస్. ఎస్. రెడ్డి అధ్యక్షతన జరిగింది పాయంత్రం పేదలకు అన్నదానం జరిగింది.

విశాఖ రచయితల గోష్ఠి

విశాఖపట్టణం, డిసెంబరు 6— ఇటీవల స్థానిక రీడింగ్ రూంలో శ్రీ బలివాడ కాంతారావు అధ్యక్షతన సాహిత్య గోష్ఠి జరిగినది. విశాఖ రచయితల సంఘం కార్యదర్శి శ్రీ ఎం.జి.కె. మూర్తి స్వాగతం పలికారు. సమావేశంలో శ్రీ పురాణం సుబ్రహ్మణ్యశర్మ మాట్లాడారు.

"అనామక" మాసపత్రిక మేనేజింగ్ ఎడిటర్ శ్రీమతి టి. విజయలక్ష్మీరాజన్‌ను సన్మానించడం జరిగింది. ఆమె గత ఎన్నికలకు విశాఖ రచయితల సహకారాన్ని కోరారు. శ్రీ రాజకొండ విశ్వనాథశాస్త్రి అతిథిగా ఆవిర్భవించారు. శ్రీ ఆచార్య సూర్యారావు వందన సమర్పణం చేశారు.

5 వేల ఎకరాలలో వరి పంటకు ముంపు

బాపట్ల తాలూకా గ్రామాలలో భారీవర్షాల ఫలితం

గుంటూరు, డిసెంబరు 6—ఇటీవల జరిగిన భారీ వర్షాలవల్ల బాపట్ల తాలూకా పల్లూరు, లింగంగుంట పాలెం, చినలింగయ పాలెం, కొంచంబారి పాలెం గ్రామాలలో అయిదు వేల ఎకరాల మేరకు పంట మునిగిపోయిందని ఆ ప్రాంతాలలో పర్యటించిన అధికారులు తెలియజేశారు.

భవిష్యత్తులో ఇలాంటి ముంపు ప్రమాదం జరగకుండా కొర్లిపెల్ల డ్రెయిన్‌ను నక్కవాగుకు కలుపుతూ 16 కిలోమీటర్ల పొడవున కాల్వ త్రవ్వాలని ఆ ప్రాంతం రైతులు ప్రభుత్వానికి వినతి పత్రం సమర్పించారు.

'బాపట్ల తాలూకాలో లెవీ తగ్గింపు'

ముఖ్యమంత్రికి శాసనసభ్యులు శ్రీ రంగారావు విజ్ఞప్తి

పొన్నూరు, డిసెంబరు 6—ఆంధ్రప్రదేశ్ యూనాని సేవా సంఘం అధ్యక్షులు శ్రీ నంబూరి శ్రీరాములు, బాపట్ల తాలూకా బాలహనివర్గాల సంఘం కార్యదర్శి డాక్టరు సజ్జా చంద్రమౌళి ఇటీవల రేపల్లెలో ముఖ్యమంత్రికి వినతి పత్రం సమర్పిస్తూ ప్రతి జిల్లాలోను రిక్లమేషన్ అధికారులను నియమించాలని, ఒకేచోట నిల్వలు, వ్యవసాయ భూములు సేకరణ అయిన జరపాలని కోరారు.

బలహీన వర్గాలకు నివేశన స్థలాలు, బడుగుబలహీనుల పట్టాలు మంజూరు చేయాలని, ఋణాల్లో ఇచ్చే కాలపరిమితి పొడిగించాలని కోరారు. యానాదులకు మత్స్యకార సహకార సంఘాలద్వారా చెరువులో చేపలు పట్టుకునే హక్కు ఇవ్వాలని కూడా విజ్ఞప్తి చేశారు.

తూర్పుగోదావరి జిల్లాలో యానాదుల దైన్య స్థితిని వారు వివరిస్తూ, జగ్గంపేటలో గిరిజన కోఆపరేటివ్ సైల్ సొసైటీ నెలకొల్పాలని కోరారు.

రేపల్లె తాలూకా మార్క్సిస్టు పార్టీకి చెందిన శ్రీ కొరటాల సత్యనారాయణ ముఖ్యమంత్రికి పంపిన వినతిపత్రం సమర్పిస్తూ తాలూకాకు నేర్వవు నీరు సక్రమంగా సరఫరా చేయాలని కోరారు. రేపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో 50 పడకలు ఏర్పాటు చేయాలని సూచించారు.

బిళ్ళగుంట, గంగడిపాలెం, లంకిపేట దిబ్బ గ్రామాల సర్పంచుల తరపున శ్రీ రావు బాలకోటేశ్వరరావు ముఖ్యమంత్రికి వినతిపత్రం సమర్పిస్తూ రేపల్లె నుంచి లంకిపేట దిబ్బకు రోడ్ నిర్మాణం చేపట్టాలని కోరారు. మత్స్య పరిశ్రమ శాఖ నుంచి రేపల్లె-గంగడిపాలెం రోడ్‌కు నిధులు మంజూరు చేయాలని, గంగడిపాలెంకు రెండు ఆర్. టి. సి. బస్సులు వేయాలని కోరారు.

లెవీ తగ్గించాలని, కొండపాతూరు, కాకుమాను, గరికిపాడు, అప్పాపురం, రొంపిచర్ల గ్రామాలలో శిస్తు రేమిషన్ మంజూరుచేయాలని శాసనసభ్యులు శ్రీ రంగారావు ముఖ్యమంత్రిని కోరారు.

ముఖ్యమంత్రి వినతి పత్రాలన్నీ తీసుకుని వాటిని పరిశీలించగలనని చెప్పారు.

భీమవరం ఇంజనీరు హఠాత్తుగా మృతి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

భీమవరం, డిసెంబరు 6—పట్టణపరిధిలో మంచినీటి సరఫరా పథకం అమలులో గణనీయమైన కృషిచేసిన పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ డివిజన్‌లో అసిస్టెంట్ ఇంజనీరు శ్రీ కె. కమలనాథరావు గత నెల 18వ తేదీ ఉదయం విశాఖపట్నం వెళుతూ రోడ్డులో నూజివీడుదగ్గర ఎనిపోయారు.

స్థానిక మునిసిపల్ కౌన్సిల్ శ్రీ కమలనాథరావు మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ తీర్మానించినది. సమావేశానికి శ్రీ నడింపల్లి అధ్యక్షత వహించారు. శ్రీ రావు వయసు 37 సంవత్సరాలు. ఇద్దరు కుమార్తెలు, భార్య వున్నారు.

పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగు సిబ్బంది కూడా సానుభూతి సంతాపతీర్మానంచేశారు.

కర్నూలు జిల్లాలో గనుల యజమానుల ఇబ్బందులు

డి. ఆర్. ఒ.పై విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, డిసెంబరు 6— కర్నూలు జిల్లా గనుల యజమానుల సమావేశం హాలులో శ్రీ ఐ. హనీఫ్‌ఖాన్ అధ్యక్షతన జరిగింది. గనులవద్దకు రహదారి సౌకర్యాలు లేక అవి ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి సమావేశం సభ్యులు డి ఆర్. ఒ శ్రీ టి. జె పోలమరిడుకు విజ్ఞప్తి చేశారు. ప్రమాదాలు జరిగే పరిస్థితులను సరిచేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

అయితే ఏడాదికి 11 లక్షల రూపాయల పన్ను వసూలవుతున్నదని, పైగా రెండు ఇబ్బందులవల్ల కార్మికులను గనులవద్దకు రప్పించలేకపోతున్నామని వారు వివరించారు.

లక్షలాదిమంది నిరుద్యోగులు, దాదాపు పదిలక్షల రూపాయలు ఇతర ఖర్చులూ చేయడం వల్ల రాష్ట్రానికి ఎగుమతి రాయల్టీ వస్తున్నదని శ్రీ ఐ హనీఫ్‌ఖాన్ అధ్యక్షులుగా కొత్త గనుల అసోసియేషన్ ఏర్పడింది.

'విశాఖ ఉక్కుఫ్యాక్టరీని తక్షణమే నిర్మించాలి'

రాష్ట్ర మంత్రికి విద్యార్థి, యువజన ప్రతినిధుల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 6— విశాఖపట్నంలో ఉక్కు ఫ్యాక్టరీని వెంటనే నిర్మించాలని కోరుతూ వివిధ విద్యా సంస్థలకు చెందిన విద్యార్థి ప్రతినిధులు, యువజన ప్రతినిధులు నిన్న ఇక్కడ రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ జనారెడ్డికి ఒక మెమొరాండం సమర్పించారు.

ఉక్కు ఫ్యాక్టరీపట్ల కేంద్ర ప్రభుత్వపు నిర్లక్ష్యధోరణి పై భారిని ఆ వినతిపత్రంలో విమర్శించారు.

స్టూడెంట్స్ ఫెడరేషన్ హైదరాబాద్ నగరశాఖ అధ్యక్షులు శ్రీ రామిరెడ్డి, హైదరాబాద్ యూత్ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ రామకృష్ణారెడ్డి తదితరులు ఆ ప్రతినిధి వర్గంలో వచ్చారు.

తిరుమలాయపాలెం సమితి గ్రామంలో నేపియర్ గడ్డి పెంపకం

తిరుమలాయపాలెం, డిసెంబరు 6— ఇటీవల జరిగిన తిరుమలాయపాలెం సమితి ఆర్థిక సంఘ సమావేశంలో సమితి ప్రాంతంలోని పాడిపశువులకు మేత నిమిత్తం సుర్దేపల్లి గ్రామంలోని 10 ఎకరాలలో నేపియర్ గడ్డి పెంచేందుకు పెయ్యి రూపాయల మొత్తాన్ని మంజూరు చేశారు.

హరిజన దినోత్సవం

ఇటీవల తిరుమలాయపాలెం సమితికి చెందిన తెట్టెలపాలు గ్రామంలో హరిజన దినోత్సవం జిల్లా మెక్కల రక్షణ శాఖ అధికారి శ్రీ వి. శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగినది. సర్వోదయతుడు శ్రీ పి. శ్రీనివాసరావు ఈ ఉత్సవం సందర్భంగా జరిగిన పోటీలలో గెలుపొందినవారికి బహుమతి ప్రదానం చేశారు. కొండాపురం సమితి బి. డి. ఒ. శ్రీ యు. గోపాల్ దాస్ ఉత్సవ ప్రాముఖ్యాన్ని వివరించారు.

అంతకుముందు సమితి మహిళా శిశు సంక్షేమ శాఖ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ శ్రీమతి వి. రామమ్మ అతిథులకు స్వాగతం చెప్పారు. గ్రామాభివృద్ధి అధికారి శ్రీ కె. ఎస్. నరసింహారావు వందనసమర్పణ చేశారు.

రాజేశ్వరపురంలో క్రీడోత్సవాలు

స్థానిక యువజనమండలి ఆధ్వర్యాన ఇటీవల రాజేశ్వరపురంలో క్రీడోత్సవాలు జరిగాయి.

ఈ సందర్భంలో కొనసాగిన కబడ్డీ, వాలీబాల్, డాడ్జిబాల్ ఆటల పోటీలలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన క్రీడాకారుల జట్లు పాల్గొన్నాయి.

ఉత్సవాల ముగింపు రోజున జరిగిన సభకు గ్రామ సర్పంచ్ శ్రీ డి. పుల్లయ్య అధ్యక్షత వహించారు ఖమ్మంజిల్లా పరిషత్తు అసిస్టెంటు ఇంజనీరు శ్రీ వాగభూషణరావు పోటీ విజేతలకు బహుమతి ప్రదానంచేశారు.

సభలో శ్రీయుతులు ఎస్. ఉపేంద్రయ్య (ఖమ్మం-సమితి మాజీ అధ్యక్షులు) వి. రామభద్రయ్య (గట్లు సింగరం సర్పంచ్) యు. గోపాల్‌దాస్ (తిరుమలాయపాలెం సమితి వి. డి. ఒ) ప్రభృతులు మాట్లాడారు.

తొలుత శ్రీ పి సుబ్బారావు అతిథులకు స్వాగతం చెప్పారు. (ఉత్సవాలలో ఫిలిమ్ ప్రదర్శనలు కొనసాగాయి) రాజేశ్వరరావు గ్రామాభివృద్ధి అధికారి శ్రీ షేక్ అబ్దుల్ వందనసమర్పణ చేశారు.

ప్రకాశికా వార్షోత్సవాలు

తిరుమలాయపాలెం సమితి గ్రామాలలో గత నెల 14 నుంచి 20 వ తేదీవరకు ప్రకాశికావార్షోత్సవాలు జరిగాయి. దాంతదిగ్విజయంగా వారంరోజులపాటు జరిగిన సమావేశాలు, ఉపన్యాసాలు, ఎగువిషయం, ఫిలిమ్ ప్రదర్శనలు కొనసాగాయి. 19 వ తేదీన ప్రకాశి శ్రీపతి ఇందిరాగాంధి జన్మదినోత్సవాలు జరిపారు. ఈ సందర్భంగా వివిధ పోటీలను నిర్వహించారు. పోటీ విజేతలకు బహుమతి ప్రదానం చేశారు.

కర్నూలు జిల్లాలో కబడ్డీ పోటీలు

కర్నూలు, డిసెంబరు 6— కర్నూలు జిల్లా గనుల యజమానుల సమావేశం హాలులో శ్రీ ఐ. హనీఫ్‌ఖాన్ అధ్యక్షతన జరిగింది. గనులవద్దకు రహదారి సౌకర్యాలు లేక అవి ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి సమావేశం సభ్యులు డి ఆర్. ఒ శ్రీ టి. జె పోలమరిడుకు విజ్ఞప్తి చేశారు ప్రమాదాలు జరిగే పరిస్థితులను సరిచేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

పల్లెలు - బస్తీలు

ఇబ్రాహీంపురం

ఇటీవల ఇబ్రాహీంపురం తాలూకా భారతీయ లోక్‌దళ్ కార్యవర్గ సమావేశం స్థానిక టౌనుహాల్‌లో జరిగినది. శ్రీ చెందాళం మృత్యుంజయరావు అధ్యక్షత వహించారు. శ్రీ చెందాళం రామమూర్తియాదు ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు. తీర్మానాలను ప్రధాన కార్యదర్శి శ్రీ బి. జె. భీమారావు ప్రతిపాదించగా ఏకగ్రీవంగా ఆమోదించారు.

కోదాడు

పిల్లాపసర వద్దుపుల ధరల పెరుగుదల దృష్ట్యా కూలీ రేట్లను పెంచవలెననే కోర్కెను స్థానిక మిల్లర్లు నిరాకరించడం దుకు నిరసనగా ఇటీవల తాలేరు హమాలీల యూనియన్‌వారు ఇక్కడ "బంద్"ను నిర్వహించారు. వీధులలోని ఊరేగారు. పలువురు హమాలీల వాస్తవిక కోర్కెలను మన్నించవలెనని బి. ఎస్. టి. యు. సి. అధ్యక్షులు శ్రీ టి. బ్రహ్మానందం మిల్లర్లకు విజ్ఞప్తి చేశారు. హమాలీలు నిరవధికమైన సమ్మెను ప్రారంభించారు.

నాల్గవ తరగతి ఉద్యోగులకు స్థలాలు

నాగార్జునసాగర్ సిబ్బంది మంత్రి శ్రీ భాట్టంకు విజ్ఞప్తి

చేబులపల్లి, డిసెంబరు 6— తెలంగాణా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం ఖమ్మం జిల్లా చేబులపల్లి శాఖ ఇటీవల రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి ఇక్కడకు వచ్చిన సందర్భంగా వినతిపత్రం సమర్పించింది.

ప్రభుత్వ పోరంబోకు స్థలాలలో ఇళ్ళు కట్టుకొనడానికి నాగార్జున సాగర్ కాల్వలకు సంబంధించిన 400మంది నాల్గవ తరగతి ఉద్యోగులకు అవకాశం ఇవ్వవలసిందిగా ఖమ్మంజ

ప్రపంచ శాంతి పరిరక్షణకు ఫ్రాన్స్-రష్యాల సంయుక్త కృషి

ఉభయ దేశాల నాయకుల అంగీకారం

రమ్‌బూలె. (ఫ్రాన్స్) డిసెంబరు 6— ద్వైపాక్షిక సంబంధాలు ప్రపంచ సమస్యల పరిష్కారానికి మార్గాలను అన్వేషించడంలో పరస్పర సహకారాన్ని పటిష్టం చేసికొనడానికి ఫ్రాన్స్ ప్రెసిడెంట్ గిస్కార్డ్ డిస్టాంగ్, సోవియట్ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు బ్రెజ్నెవ్ అంగీకరించారు.

నిన్న ఇక్కడ వారిరువురి మధ్య ఆరు గంటలకుపైగా జరిగిన శిఖరాగ్ర చర్చలలో ఈ అంగీకారం కుదిరింది.

14 వ శతాబ్దానికి చెందిన రమ్‌బూయి లెట్ కోటలో మూడు రోజులపాటు వారిరువురి మధ్య సంప్రదింపులు జరుగుతాయి. తొలి రోజు చర్చలలో విస్తృతమైన ఈ అంగీకారం కుదిరిందని ఫ్రెంచ్, సోవియట్ అధికారులు తెలియజేశారు.

నిన్న రాత్రి జరిగిన విందులో బ్రెజ్నెవ్‌తో ఫ్రెంచ్ ప్రెసిడెంట్ ఇలా అన్నారు:

"మా విదేశాంగ విధానంలో ఫ్రాన్స్—రష్యాల మధ్య సహకారం అన్నది ప్రాయశమైన అంశమని ప్రపంచ శాంతి సాధించడానికే మేము కృషి చేయగలమని నా వ్యక్తిగత అభిప్రాయం."

బ్రెజ్నెవ్ తన ప్రసంగంలో ఫ్రాన్స్-రష్యాలమధ్య సంబంధాలను మరింత అభివృద్ధిచేసికొనవలసిన అవసరతను ఉగ్గడించారు.

ఇటీవల వ్లాడివొస్టాక్‌లో ప్రెసిడెంట్ ఫోర్డ్‌తో తాను జరిపిన చర్చలను బ్రెజ్నెవ్ ఫ్రాన్స్ ప్రెసిడెంట్‌తో జరిపిన సమావేశాన్ని పోల్చారు.

పశ్చిమాసియా పరిస్థితి

పారిస్, డిసెంబర్ 6— పశ్చిమాసియా పరిస్థితి ఇంకా ప్రమాదకరంగా వున్నదని, తిరిగి యుద్ధం ప్రజ్వరిల్లే అవకాశాలను త్రోసిపుచ్చడానికి వీలులేదని రష్యా భావించుతున్నదని సోవియట్ ప్రతినిధి జమియతిన నిన్న అన్నారు.

తిరువేంద్రంలో స్కూలు విద్యార్థుల తగాదా: ఒకని మృతి

తిరువేంద్రం, డిసెంబర్ 6— ఇక్కడి ఒక పాఠశాలలోని 11 సంవత్సరాల విద్యార్థి నిన్న ఇద్దరు తనతోటి పాఠశాలలో జరిగిన కొట్లాటలో తగిలిన గాయాలవల్ల మృతిచెందినట్లు తెలియవచ్చింది.

గాయపడిన ఆ విద్యార్థి నెత్తుడు వాంతి చేసుకుని స్పృహతప్పి పడిపోగా అతనిని చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో చేర్చి చికిత్స చేసినప్పటికి ప్రయోజనం లేకపోయిందని చెప్పారుతున్నది. పోలీసులు ఈ సంఘటన గురించి కేసు రిజిష్టరుచేశారు.

బ్రిటిష్ ఇండియా కార్పొరేషన్ వ్యవహారం

శ్రీ దీక్షిత్ వివరణపై లోకసభలో ఘర్షణ

న్యూఢిల్లీ, డిసెంబరు 6—ఒన్న భోజన విరామ సమయం అనంతరం లోకసభ సమావేశమైనప్పుడు అధికార, ప్రతిపక్ష సభ్యులు ఒకరిపై ఒకరు దాదాపు 45 నిమిషాలసేపు ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకున్నారు.

బ్రిటిష్ ఇండియా కార్పొరేషన్ నుంచి తాను డబ్బు తీసుకున్నట్టుగా శ్రీ మధులిమాయే చేసిన ఆరోపణ అబద్ధమని పార్టు ఫోలియోలేని మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ వివరణ ఇచ్చినపుడు ఈ గొడవ ప్రారంభమైంది.

శ్రీ దీక్షిత్ వివరణ అనంతరం చర్చకు నీలంసంజీవరెడ్డి ఉప రాష్ట్రపతి శ్రీ జి. స్వైల్ ఉగ్రరూపం అంటున్నప్పటికీ, కేకలు, ప్రతికేకలు సాగుతూనేవున్నాయి. శ్రీ రామనాథ గోయంకా (ఇండి) లేచి, తానుకూడా ఒక వివరణ యివ్వవలసి వున్నదని అన్నారు.

స్పీకరు ఈ విషయం పరిశీలిస్తున్నారని, ఒక నిర్ణయాన్ని తరువాత తెలియజేయగలరని శ్రీ స్వైల్ ఆయనకు చెప్పారు.

ఈ దశలో శ్రీ మధులిమాయే తోళ్యం చేసుకుని, నిన్న శ్రీ గోయంకా, కాంగ్రెసు సభ్యుల మధ్య జరిగిన పద్యణలో స్పీకరు తొలగించిన అంశాలను కూడా ఆకాశవాణి ప్రసారం చేసిందని పేర్కొన్నారు.

అయితే, తొలగించబడిన భాగాలను గురించి తమకు స్పష్టమైన అవగాహన లేదని. అవి తొలగించిన భాగాలే గనక అయితే ప్రసారం చేయడం హక్కుల ఉల్లంఘన కిందకు వస్తుందని ఉపసభాపతి అన్నారు.

ఉపసభాపతి తీర్పువల్ల తాము సంతృప్తి చెందినట్టు శ్రీ గోయంకా చెప్పారు.

ఆ తర్వాత కేకలు, ప్రతికేకలు ప్రారంభమయ్యాయి. శ్రీ గోయెంకా, ఇతర ప్రతిపక్ష సభ్యులు కొందరు ఒకవైపు శ్రీ ప్రియరంజన్ దాస్‌మున్షి, ఇతర కాంగ్రెసు సభ్యులు కొంతమంది మరోవైపు తీవ్ర వ్యక్తిగతంగా ఉగ్రరూపం దాల్చారు.

శ్రీ అరవిందుని 24 వ వర్ధంతి ఉత్సవాలు డిసెంబర్ అయిదవ తేదీన ఆశ్రమ వాసులు జరిపినట్లు పుదుచ్చేరి వార్త.

లైసెన్స్ విషయంలో శ్రీ మిశ్రా సిఫారసు

లోకసభలో శ్రీ ఎస్. ఎన్. మిశ్రాచే "నోట్" వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబరు 6-శ్రీ ఎల్. ఎన్. మిశ్రా వాణిజ్య శాఖ మంత్రిగా వున్నపుడు ఎగుమతి, దిగుమతి వ్యవహారాల చీఫ్ కంట్రోలర్‌కు వ్రాసినట్టు చెప్పబడుతున్న ఒక నోట్‌ను సంస్థా కాంగ్రెసు నాయకుడు శ్రీ ఎస్. ఎన్ మిశ్రా నిన్న లోకసభలో చదివారు.

శ్రీ తులే మోహన్‌రామ్‌తో సంప్రదింపులు జరిగిన అనంతరం ఆయన ఆలా నోట్ వ్రాశారట.

లైసెన్స్ వ్యవహారమై ఒక దరఖాస్తుపై అంతకుపూర్వం గైకొన్న నిర్ణయాన్ని పునః పరిశీలించవలసిందిగా ఆదేశిస్తూ శ్రీ ఎల్ ఎన్. మిశ్రా ఆ నోట్‌లో వ్రాశారు.

రైల్వే మంత్రి శ్రీ మిశ్రాపై ప్రతిపక్షాల హక్కుల తీర్మానం తీసికొనిరాగా చర్చలో నేడు పునఃప్రారంభమైంది. చర్చలో పాల్గొంటూ శ్రీ ఎన్. ఎన్. మిశ్రా ఆ నోట్‌లోని వివరాలు చదివారు.

ప్రతిపక్షం వాదనలు ముగిసినాయి. ఆరోపణలకు రేపు సమాధానం ఇవ్వవలసిందిగా శ్రీ మిశ్రాను ఆదేశించనున్నట్టు స్పీకర్ ప్రకటించారు.

శ్రీ ఎస్ ఎన్. మిశ్రా నోట్ చదువుతూ పుడగా పోవలిస్టు విక్కుడు శ్రీ మధులిమాయే అడ్డుతగిలి శ్రీ మిశ్రా చదువుతున్న నోట్ అభియోగపత్రంలోని భాగంకాదని ధ్రువీకరణకు సంబంధించినవివరణకాక ఇతర పత్రా ఏదైనావుంటే దానిని సభకు సమర్పించవలసిందిగా ఆదేశించాలని సూచించారు.

మంత్రి తన అధికారికి పంపిన పైలులో గల భాగాన్ని తాను చదువుతున్నానని, ఆ ఫైలు సి. బి. ఐ. అధీనంలో కలదని. అందువల్ల సి బి ఐ. నివేదికను సభముందు వుంచక తప్పదని అన్నారు.

వ్యవహారాన్ని త్వరగా పరిష్కరించడానికి వీలుగా పుదుచ్చేరి వెళ్ళి అక్కడి కక్కడే పరిశీలించవలసిన అసాధారణమైన విధానాన్ని మంత్రి సూచించారని. ఆ సూచన తరువాతనే 1972 ఆగస్టు 23వ తేదీన నోట్ వ్రాశారని శ్రీ ఎస్. ఎన్. మిశ్రా పేర్కొన్నారు.

అనంతరం ఈ సమస్యపై ప్రస్తుత వాణిజ్యశాఖ మంత్రి శ్రీ డి. పి. ఛటోపాధ్యాయ మాట్లాడుతూ లైసెన్సు మంజూరు చేయడం సక్రమంగా జరిగిందని. వ్యవహారాలలో సంశయించ తగినదేదీలేదని. ప్రభుత్వం విధానానికి అనుగుణంగానే వున్నదని స్పష్టంచేశారు.

1971 నియోగ ఎగుమతి కుంభకోణం సందర్భంలో తమిళనాడు ఆహార విభాగానికిచెందిన పోలీసులు 12 మందిపై ఛార్జి షీట్‌ను దాఖలు చేసినట్టు మద్రాసువార్త.

ఇండో-చెక్ వాణిజ్య, ఆర్థిక, సాంకేతిక సహకార ఒప్పందంపై న్యూఢిల్లీలో చెక్ విదేశ వాణిజ్య మంత్రి శ్రీ అంద్రేవర్పారీహోక్ (ఎడమవైపర), ఇండియా వాణిజ్య మంత్రి శ్రీ డి.పి. ఛటోపాధ్యాయ (కుడివైపర) సంతకాలు చేస్తున్నదృశ్యం. చెక్ ప్రధాని స్ట్రౌగల్, ప్రధాని ఇందిరాగాంధీలను కూడా ఫొటోలో చూడవచ్చు.

గార్నియా స్థావరంపై బ్రిటన్ నిర్ణయానికి ఢిల్లీ ఆందోళన

న్యూఢిల్లీ, డిసెంబర్ 6— హిందూ మహాసముద్రంలోని డిగోగార్సియా దీవిలో సైనిక స్థావరం విస్తరణకు సౌకర్యాలు కలుగచేయాలన్న అమెరికా ప్రతిపాదనను బ్రిటన్ అంగీకరించడంపట్ల ఇండియా తన తీవ్ర ఆందోళనను బ్రిటిష్ ప్రభుత్వానికి తెలిపింది.

బ్రిటిష్ ప్రభుత్వ నిర్ణయాన్ని తెలియచేసే నిమిత్తం బ్రిటన్ హైకమిషనర్ పర్ మైఖేల్ వాకర్ విదేశాంగ శాఖ కార్యాలయానికి వెళ్ళినపుడు ఇండియా తన ఆందోళనను వెల్లడించినట్టు తెలుస్తున్నది.

కామన్స్ సభలో ఈ నెల మూడవ తేదీన రక్షణ మంత్రి రాయ్‌జాన్‌సన్ పై నిర్ణయాన్ని ప్రకటన చేయడానికి ముందే, మైఖేల్ వాకర్ ఢిల్లీలో విదేశాంగ శాఖకు వెళ్లారు.

తమ ప్రభుత్వ నిర్ణయాన్ని తెలిపేందుకు బ్రిటిష్ హైకమిషనర్ విదేశాంగశాఖ కార్యాలయానికి వచ్చినపుడు ఇండియా పై నిర్ణయంవల్ల ఆందోళన తెలిపింది దీని వల్ల హిందూమహాసముద్రంలో అగ్ర రాజ్యాలమధ్య వైషమ్యాలు రగిలేందుకు అవకాశం వుంటుందన్న అభిప్రాయాన్ని విదేశాంగశాఖ వెలిబుచ్చింది.

హిందూమహాసముద్ర ప్రాంతంలో సైనికస్థావరాలకు వ్యతిరేకంగా ఆప్రాంతానికు చెందిన దేశాలు విరసనను తెలిపినప్పటికీ, ఆ దేశాలలో ఇంగ్లండ్‌కు సత్సంబంధాలు వున్నప్పటికీ, అటువంటి నిర్ణయం తీసుకోవడంవల్ల ఇండియా ఆశ్చర్యం వ్యక్తం చేసింది.

ఇండియా పెక్కు జాతీయ, అంతర్జాతీయ సంస్థలలో, సైనిక స్థావరాల ఏర్పాటును వ్యతిరేకించింది. అంతేగాక, హిందూ మహాసముద్రాన్ని శాంతిమండలంగా పుంచాలని వలు ఇతరదేశాలతో ప్రచారం చేసింది

అమెరికా ప్రతిపాదనను అంగీకరిస్తున్నట్టు ఇంగ్లండ్ రక్షణశాఖ మంత్రి రాయ్‌జాన్‌సన్ ప్రకటించారు. హిందూ మహాసముద్రంలో రష్యా నౌకాస్థావరం, తాము ఈ నిర్ణయానికి రావడంలో ఒక భాగంగా ఆయన వ్యక్తం చేశారు.

గోరఖ్‌పూర్‌లో జిల్లా పరిషత్ ఆఫీసు సామగ్రికి నిప్పు

గోరఖ్‌పూర్, డిసెంబర్ 6— కాంగ్రెసు పార్లమెంటుసభ్యుడు శ్రీ యశ్‌పాల్ కపూర్ రాకవల్ల కోపోద్రిక్తులైన విద్యార్థులు నిన్న జిల్లా పరిషత్‌కు చెందిన లక్ష రూపాయల సామానుకు నిప్పుపెట్టారు.

అంతకుముందు డిగ్రీ కాలేజీలో శ్రీ కపూర్ సభ జరగకుండా చేశారు. ఆ తర్వాత శ్రీ కపూర్, ఉత్తరప్రదేశ్ రవాణా మంత్రి శ్రీ రాజమంగళ్ పాండే కార్యకర్తల సభలో ప్రసంగించిన తరువాత పరిషత్ కార్యాలయానికి వెళ్ళి పరిషత్ సామగ్రి, రికార్డులను తగులబెట్టారు, కిటికీలు బద్దలుకొట్టారు.

ఈ సంఘటన అనంతరం, పట్టణంలో 144 వ సెక్షన్ విధించారు. వారం రోజుల పాటు విద్యాసంస్థలను మూసివేశారు.

విద్యార్థుల గుంపులను అదుపుచేయడానికి పోలీసులు లాఠీలు ప్రయోగించారు. పలువురు విద్యార్థులు, పోలీసులు. అధ్యాపకులు లాఠీలు, రాళ్ళదెబ్బలవల్ల గాయపడ్డారు. వార్త.

బీహార్ విధాన సభకు వచ్చే మార్చిలో ఎన్నికలు

జయప్రకాశ్ నారాయణ్ ప్రకటన

పాట్నా, డిసెంబరు 6— బీహార్ శాసనసభను 1975 మార్చి నాటికి రద్దు చేయకపోయినట్లయితే 'జనతా విధాన సభకు' తాను ఎన్నికలు జరుపుతానని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ప్రకటించారు

ఇక్కడకు సమీపంలోని పూర్ణియా పట్టణంలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ తన ఎన్నికల కార్యక్రమాన్ని వివరించారు.

విద్యార్థులు, ప్రజా కార్యావరణ సంఘాలు అభ్యర్థులను నిలబెట్టినచోట్ల ప్రతిపక్షాలు వారిని వ్యతిరేకించకూడదు. కమిటీలు ఎకగ్రీవంగా అభ్యర్థిని ఎన్నుకోవడానికి చోటు. కాంగ్రెసు — కమ్యూనిస్టు కూటమికి వ్యతిరేకంగా ఆందోళనను సమర్థిస్తున్న పక్షాలు అంగీకృత అభ్యర్థిని నిలబెట్టవచ్చు.

కులం, మత తేడాలను తొలగించడానికి కొత్త ఆందోళనను త్వరలో తాను ప్రారంభిస్తాని కూడా శ్రీ జయప్రకాశ్ చెప్పారు.

ఛత్ర సంఘర్ష, జనసంఘర్ష సమితులలో నాయకత్వం కోసం జరుగుతున్న కీచులాటలవల్ల ఆయన ఆందోళన వ్యక్తపరిచారు. ఈ దోరణులను అరికట్టవలసి లేకపోతే ప్రజలు అందుకు బాధ్యులను ప్రోసి వుద్ఘుతారని ఆయన హెచ్చరించారు.

హిందీ వ్యతిరేకాందోళనకారులకు పెన్షన్ స్కీమును వర్తింపజేస్తూ తమిళనాడు ప్రభుత్వం జారీచేసిన ఉత్తరువు చెల్లనేరదన్న పిటిషన్‌ను మెంబర్ బిదేస్తూ మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి శ్రీ జి. రామానుజం ఉత్తరువుచేసినట్టు మద్రాసు వార్త.

సంగ్రహ వార్తలు

టెహరాన్‌లో 40 మంది దుర్మరణం

టెహరాన్, డిసెంబరు 6— టెహరాన్ అంతర్జాతీయ విమానాశ్రయంలోని ఒక గిడ్డంగి కప్పు కొంత నిన్న కూలిపోవడంతో సుమారు 40మంది మరణించినట్టు, 40 మంది గాయపడినట్టు తెలుస్తున్నది.

కప్పుమీద మంచు పేడుకొని పోవడంతో ఈ దుర్ఘటన జరిగింది.

స్వీడన్‌లో మధ్యంతరం ఎన్నికలు

కోపెన్‌హాగెన్, డిసెంబరు 6— స్వీడన్‌లో మధ్యంతరం ఎన్నికలు జరుగనున్నవి ప్రధాని పాల్‌హార్ట్‌లింగ్ ప్రకటించారు.

వేతనాలు స్థిరీకరణజేయాలని, ధరలను అదుపులో వుంచడానికి సమగ్ర ప్రణాళికను మైనారిటి ప్రభుత్వం ప్రవేశపెట్టగా పోక్ టింగ్ (పార్లమెంటు) తిరస్కరించడంతో ఆయన ఆలా ప్రకటించారు.

సినీ దర్శకుని మృతి

రోమ్ డిసెంబరు 6— "డైవోర్స్ ఇటాలియన్ స్టైల్" చిత్రానికి దర్శకత్వం వహించిన ఆస్కార్ అవార్డు గ్రహీత పియట్రోజెర్మి (సన్న ఇక్కడి రోమ్ క్లినిక్‌లో మరణించారు

ఆయన వయస్సు 60 సంవత్సరాలు. లివర్ క్యాన్సర్‌తో బాధపడుతున్నారు.

నిక్సన్ ప్రకటన

వాషింగ్టన్, డిసెంబర్ 6— డాక్టర్లు నిర్ణయించిన తేదీవరకు తాను వాటర్‌గేట్ వివాదంపై సాక్ష్యం ఇవ్వలేనని అమెరికా మాజీ ప్రెసిడెంట్ రిచర్డ్ నిక్సన్ అమెరికా డిస్ట్రిక్టు జడ్జి జాన్ సిరికాకు తెలియజేశారు.

కోర్టు నియమించిన ముగ్గురు డాక్టర్ల బృందం నిక్సన్‌ను పరీక్షించి ఆయన జనవరి అరవ తేదీన సాక్ష్యం చెప్పగలరని నిర్ణయించారు.

డాలర్ విలువ తగ్గుదల

బ్రస్సెల్స్, డిసెంబరు 6— మూడు రోజుల నుంచి అమెరికా డాలర్ విలువ ఇతర పాశ్చాత్యదేశాల కరెన్సీ విలువతో పోల్చిచూస్తే తగ్గిపోతున్నది. నిన్న కూడా తగ్గుదల కన్పించింది.

మంగళవారం నాడు బంగారం ధర తగ్గిపోగా నిన్న కొంతపుంజుకొన్నది.

సౌదీ అరేబియాకు ఆయుధాలు

న్యూయార్క్, డిసెంబర్ 6— సౌదీ అరేబియా-ఫ్రాన్సులమధ్య ఆయుధాల విషయంలో జరిగిన బేరాన్ని ఇరాన్‌కు వ్యతిరేకంగా ఆయుధ సమీకరణగా అరబ్ దేశాలు భావించుతున్నాయి.

శ్రీలంకలో విమాన ప్రమాదం

కొలంబో, డిసెంబరు 6— 141మందితో కూలిపోయిన డిసి విమానం శిథిలాలకోసం, మృతదేహాలకోసం శ్రీలంక వైమానిక దళానికి చెందిన బృందం దుర్ఘటన జరిగిన ప్రాంతంలోకి అర్ధరాత్రి నిర్వహించింది. నిన్న రాత్రి వరకు ఎంత వెదికినా ఎవరూ జీవించి వున్న ఆనవాలు కన్పించలేదు.

భారత నౌకాదళం వార్షికోత్సవాలు

రాష్ట్రపతి, ప్రధాని ప్రభృతుల సందేశం

న్యూఢిల్లీ, డిసెంబరు 6— నౌకాదినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్, రక్షణ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ నౌకాదళం అధికారులు, నావికులను అభినందిస్తూ సందేశాలు పంపారు.

దేశ సరిహద్దులను, సార్వభౌమత్వాన్ని రక్షించడంలో నౌకాదళం పాత్రను వారు కొనియాడారు.

గతంలో అధికారులు, నావికులు సాధించిన విజయాలను శ్రీ అహమ్మద్ ప్రశంసిస్తూ, ధైర్యోత్సాహాలు, నైపుణ్యంవంటి గొప్ప సాంప్రదాయాలను కొనసాగించడంతో పాటు, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించగలరన్న అశాభావాన్ని వ్యక్తం చేశారు.

కోస్తాతీరం రక్షణలో నౌకాదళం పాత్ర ప్రధానమైనదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి తమ సందేశంలో పేర్కొన్నారు.

నౌకా దళాధిపతి అడ్మిరల్ ఎస్. ఎన్. కోహ్లి కూడా అభినందన సందేశం పంపారు.

వర్గీకృత ప్రకటన

లారీ అమ్మకము

1973 మోడల్ టాటా డీజిల్ లారీ అన్ని ప్రమాదంలో కాలిపోయినది. స్క్రాపు రూపములో అమ్మకమునకు వున్నది. కావలసినవారు ఈ క్రింది అడ్రసుకు కొటేషన్సు పంపవలయును.

The United India Fire and General Insurance Co. Ltd, United India, Salipeta, Jawahar Street, Kakinada. Phone. 1994.

ఆఫీస్ ఆఫ్ ది సూపరింటెండింగ్ ఇంజనీర్ : పి. డబ్ల్యు. డి. యస్. యస్.
కెనాల్స్ సర్కిల్, జగ్గయ్యపేట.

చిట్ టెండరు నోటీసు నెం. 7/74-75

దిగువ తెలియచ్చబడిన పనులు చేయుటకుగాను విడివిడిగా సీలువేసిన టెండర్లు పి. డబ్ల్యు. డి. I. 11 & 111 రిజిస్టర్డ్ కంట్రాక్టర్ల మంచి ప్రసిద్ధిచెందిన సంస్థలనుంచి 31-12-74 తేదీ సా॥ గం. 3-30 ల వరకు తీసుకోబడి తిరిగి అదేరోజు సాయంత్రం గం. 4-00 లకు అప్పటికి హాజరుగావున్న కంట్రాక్టర్ల సమక్షములో తెరువబడును.

క్రమ నెంబరు	పని యొక్క పేరు	పని యొక్క సుమారు విలువ	ఎర్నెస్టు మనీ, డిపాజిట్ 1½%	టెండర్ ఫారం వెల	టెండరు సెక్యూరిటీ	కంట్రాక్టు కాలం	కంట్రాక్టు పద్ధతి
1.	బ్లాకునెం 17 లో 16+17వ డ్రాంచికెనాల్ యొక్క మై 0/0 నుంచి 1/0 (కి. మీ. 0/0 నుంచి 1.61) వరకు ఎర్త్ వర్క్ ఎక్స్‌కావేషన్.	రు. 3 00లక్షలు	రు. 4500/-	రు. 30/-	6మాసములు		L. S.
2.	— డిటో—బ్లాకునెం. 17లో మై. 1/0 నుంచి 2/0 (కి మీ 1.61 నుంచి 3.22) వరకు	1.80లక్షలు	2700/-	30/-	- డిటో -		L. S.
3.	— డిటో—బ్లాకునెం. 17లో మై. 4/0 నుంచి 5/0 (కి.మీ. 6.44నుంచి 8 05) వరకు	1.46లక్షలు	2200/-	30/-	- డిటో -		L. S.
4.	— డిటో — బ్లాకు నెం. 17 లో మై. 5.5. 600 నుంచి 6.6.0 (కి. మి. 8.24 నుంచి 10 86) వరకు	2 40లక్షలు	3600/-	30/-	- డిటో -		L. S.
5.	— డిటో—బ్లాకునెం. 17 లో మైలు 6-6-0 నుంచి 7-5-330 (కి. మి. 10.86 నుంచి 12 38) వరకు	2 65లక్షలు	4000/-	30/-	- డిటో -		L. S.
6.	—డిటో— బ్లాకు నెం. 19 లో 19 వ మేజర్ - కి. మీ. 8 42 నుంచి 10.30 (మై 5-1-550 నుంచి 6/3+165) వరకు	1 17లక్షలు	1700/-	30/-	- డిటో -		L. S.
7.	—డిటో— బ్లాకు నెం. 19 లో 19 వ మేజర్ కి. మీ. 10 30 నుంచి 13.70 (మై. 6/3+1 5 నుంచి 8/4+110) వరకు	1.46లక్షలు	2200/-	30/-	- డిటో -		L. S.
8.	16+17వ బ్రాంచి కెనాల్ యొక్క కి. మీ. 11.01 వద్ద 7.8' డ్రాప్ పిర్మించుట	0.60 లక్షలు	900/-	25/-	- డిటో -		L. S.
9.	యస్.యస్. లెఫ్ట్ మెయిన్ కెనాల్ యొక్క కి. మీ. 115.68 నుంచి 115 81 (Ch 3817.10 నుంచి 3821.70) వరకు మిగిలివున్న ఎర్త్ వర్కు ఎక్స్‌కావేషన్	1.50 లక్షలు	2250/-	30/-	- డిటో -		L. S.

టెండరు షెడ్యూళ్ళకొరకు దరఖాస్తులు 20-12-74 వరకు తీసుకొనబడును. ఆ తేదీ తర్వాత చేరు దరఖాస్తులు సాధారణముగా పరిశీలించబడవు 24-12-74 తేదీ నుంచి 27-12-74 తేదీవరకు టెండరు షెడ్యూళ్ళు సర్దుబాటు చేయబడును. పైన తెలియపరచబడిన టెండరు షెడ్యూళ్ళ ఖరీదు (వాపసు చేయబడనిది) స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, జగ్గయ్యపేటలో చెల్లింపు అయ్యేలా పే అండ్ అకౌంట్స్ ఆఫీసరు ఎస్.ఎస్ ప్రాజెక్టు, జగ్గయ్యపేటవారి పేర డ్రాఫ్టు తీసుకొని దరఖాస్తులతోపాటే జతపరిచి పంపవలయును. ప్రత్యేకంగా కోరబడే టెండరు షెడ్యూళ్ళు పోస్టుద్వారా పంపబడవు. పోస్టుద్వారా పొందగోరువారు సెట్ ఒకటికి రు 5/-లు (అయిదు రూపాయలు మాత్రము) అదనంగా చెల్లించాలి. టెండరు షెడ్యూళ్ళు రవాణాలో పోయినగూ లేదా ఆలస్యంగా చేరినగూ దీనికు సంతకముదారు ఎట్టి బాధ్యత వహించరు.

ఏ కారణము చూపకుండానే ఏ టెండరునైనను లేదా అన్ని టెండర్లను తిరస్కరించు అధికారము సూపరింటెండింగ్ ఇంజనీరు నాగార్జునసాగర్ కెనాల్స్ సర్కిల్, జగ్గయ్యపేట వారు రిజర్వు చేసుకొని వున్నారు.

(సం) ఆర్. సత్యనారాయణమూర్తి,
సూపరింటెండింగ్ ఇంజనీర్.

DB D3/W/3667M Dt. 3-12-74

చిడలకాదు సస్యరక్షక మందులు కూడా సక్రమముగా ఉపయోగించనిచో మీ పొగాకు పంటను నాశనం చేస్తాయి.

మన పొగాకును దిగుమతి చేసుకొంటున్న అనేక దేశాలకు సస్యరక్షక మందుల అవశేషాలు కలిగించే ప్రమాణం పట్లనూ తెలుసు. ఈ కారణంగా వారు దిగుమతి చేసుకొంటున్న పొగాకును అవశేషాలకై పరీక్షిస్తున్నారు. అందువలన అమోదించిన సస్యరక్షక మందులను సరియైన గాఢత మోతాదులలో అవసరము కలిగినప్పుడు మాత్రమే ఉపయోగించి వీలైనంత తక్కువ అవశేషాలు కలిగిన పొగాకును ఉత్పత్తి చేయుటయే మనకు శ్రేయస్కరము.

కొద్ది సస్యరక్షక మందులు మాత్రమే పొగాకుపై ఉపయోగించవచ్చును. ఈ కొద్ది మందుల విషయంలో కూడా హెచ్చు అవశేషాలను సమ్మతించరు. క్లోరినేటెడ్ హైడ్రోకార్బన్‌కు సంబంధించిన సస్యరక్షక మందులు పొగాకుపై వాడుటకు ఆమోదింపబడ లేదు. సస్యరక్షక మందులు ఆకులపై పొడి రూపములో ఉపయోగించినచో (ఆమోదించినవి కూడా) ఈ ఆకు కొనుగోలుకు పనికిరాదని త్రిప్పి వేయబానికి దారితీయవచ్చు.

పంటపై వాడిన సస్యరక్షక మందుల కారణంగానే కాకుండా గాలి ద్వారా ఎగిరివచ్చి మీ పొలంలో పడుటవలన, ప్రక్క పొలములలో నిర్లక్ష్యముగా మందు పిచికారి చేయుట/పొడి రూపములో చల్లుటవలన కూడా మీ పొగాకులో సస్యరక్షక మందుల అవశేషాలు హెచ్చు అవుతాయి. అంతేకాకుండా హెచ్చు మోతాదులో అతి నిరోధకమైన సస్యరక్షక మందులు ఉపయోగించిన పొలములో పొగాకు పండించినప్పుడు కూడా ఆమోదింపబడని హెచ్చు అవశేషాలు కలిగిన పొగాకు దిగుబడి అయ్యే అవకాశం ఉంది.

సూచన: పైనుదహరించిన సస్యరక్షక మందులలో సూచించని ఏ మందు గురించైనా వివరములు కావలసినవారు రాజమండ్రిలో కేంద్ర పొగాకు పరిశోధనా సంస్థ వారినిగాని, ఐ.ఎల్.టి.డి. పరిశోధనా శాఖ సిబ్బందినిగాని సంప్రదించండి.

ఈ క్రింది సూత్రములను పాటించినచో పొగాకు పంటలోని సస్యరక్షక మందుల అవశేషములను తక్కువ స్థాయిలో నుంచవచ్చును.

1. చీడలు, తెగుళ్ళను నివారించే అన్ని కృషి పద్ధతులను అమలు జరపండి. చీడలో నారు తీత అయిన వెంటనే నారు మళ్ళను తీసి వేయుట, పొగాకు పంట అయిన తర్వాత ఎండిన కాడలను సక్రమముగా నాశనము చేయుట, పంట మార్పిడి, వేసవిలో పొలము దున్నుట, ఆరోగ్యమైన, బలమైన నారును ఉపయోగించుట, చీడలు, తెగుళ్ళ సోకిన మొక్కలను పొలము నుండి పెరికి నాశనము చేయుట, తలకొట్టి రెడ్డ తీయుట మొదలైనవి అవలంబించి, చీడలు, తెగుళ్ళవలన కలుగు నష్టాన్ని తగ్గించవచ్చు.
2. చీడ బాలా స్వల్పంగా కనిపించినప్పుడు, అది హెచ్చుగా వృద్ధి చెందనప్పుడు, లోందర పడి పొలమంతా సస్యరక్షక మందులనువయోగించవద్దు. ఉదాహరణకు లద్దె పురుగును చేతితో ఏరి నాశనము చేయవచ్చు.
3. పేనుబంక పొలములో కనిపించినచో చీడ సోకిన మొక్కలకు మాత్రమే మందు చల్లవలెను. పూర్తిగా నిర్మూలనకు సాధ్యము కాదని గమనించి నప్పుడు మాత్రమే పొలంతా మందును వాడండి.
4. హెచ్చు మోతాదులో సస్యరక్షక మందులు ఉపయోగించే ప్రతి, మిరప చేనులు పొగ తోటకు, ప్రక్క నుంచే వాటిపై నుపయోగించే మందులు మీ పంటపై పడకుండా నుండుటకు తగు జాగ్రత్తలను తీసుకొనవలెను.
5. ఎక్కువ కాలము నాశనము కాని సస్యరక్షక మందులను, హెచ్చు మోతాదులో ఉపయోగించిన పొలములో పొగాకును సేద్యము చేయవద్దు.
6. సస్యరక్షక మందులను సరిసమానముగా పిచికారి చేయుటకు మీ స్ప్రేయర్‌ను బాగుచేసి ఉంచుకోండి.
7. సిఫారసు చేసిన కన్న గాఢముగా కాని, హెచ్చు మోతాదులో గాని అనవసరముగా ఉపయోగించవద్దు.
8. పిచికారి చేయుటకు ముందు ఈ మందు కలిపిన ద్రవమును పూర్తిగా కలపండి. పిచికారి చేయునప్పుడు కూడా మధ్య మధ్య కలపడం మంచిది.
9. బలమైన గాలులు వీచుచున్నపుడు మందును పిచికారి చేయవద్దు.
10. మొక్కలోనికి పోయి పనిచేయు క్రిమి సంహారక మందులు (సిస్టమిక్) ఉపయోగించినపుడు మొక్క పైభాగములోని కొద్ది ఆకులకు మాత్రమే పిచికారి చేయవలెను
11. ఆకు తీతకు, ఆఖరి సారి మందు వాడకానికి సుమారు పక్షం రోజులు ఖాళీ ఉండేట్లు చూచుకోవలెను.

పొడి రూపములోనున్న సస్యరక్షక మందులను పొగాకుపై ఉపయోగించరాదు.

క్రిమి సంహారక మందులన్నియు విషపూరితములైనవి. కనుక ఉత్పత్తిదారుల సలహాలను తగు జాగ్రత్తగా అనుసరించవలెను.

హెచ్చు కాలము తమ శక్తిని కోల్పోనటువంటి డి.డి.టి., టి. డి. జి., బి. హెచ్. సి., టోక్సాఫేన్, ఆల్డ్రిన్, డై ఎల్డ్రిన్, ఎండ్రిన్ మొదలైన క్లోరినేటెడ్ హైడ్రోకార్బన్ తెగకు చెందిన సస్యరక్షక మందుల అవశేషాలుగల పొగాకు అమ్ముటకు సాధ్యముకాదని గుర్తుంచుకోండి.

పూర్తి సమాచారం కోసం ఐ.ఎల్.టి.డి. వారి విస్తరణ శాఖతో గాని, రాష్ట్ర వ్యవసాయ శాఖతో గాని సంప్రదించండి.

పొగాకు పండించే రైతుల వినియోగం కోసం

ఐ.ఎల్.టి.డి. ఇండియన్ లీఫ్ టొబాకో డెవలప్‌మెంట్ కంపెనీ లిమిటెడ్

ఐ.ఎల్.టి.డి. పొగాకు శాస్త్రీయ వ్యవసాయ సిబ్బందికి మర్యాదాపూర

Appeal to Civil Assistant Surgeons of Andhra Pradesh

Please furnish your service Particulars (date of birth, qualification Year of selection of APPSC, date of joining service, Temporary/Probationer/App. Probationer, date of regularisation, Present Pay (basic+ allowance), If selection grade, its particulars etc.) **Within a week** to their respective State General Secretaries to represent to the Government with full information and for discussions regarding regularisation of services of Temporary Civil Asst. Surgeons, creation of Intermediate cadre and promotions.

Dr. PEDARLA MADHUSUDHANA RAO, Dr. C.L. KANTHA RAO

నిర్యాణము

నా తండ్రిగారైన శ్రీ మాతిరెడ్డి సూర్యారావు [ప్రొ॥ సత్యనారాయణ కేఫ్] గారు అనందనామ సంవత్సర, శాక్లిక అర్ధ దశమి ఆదివారం ది.24-11-74 మధ్యాహ్నం స్వర్గస్థులైరి. ది 8-12-74 ఆదివారం కొబ్బరితోట లోని నా స్వగృహమందు దెహకార్యము జరుపబడును. ఇట్లు,

మాతిరెడ్డి బాపిరాజు
మాతిరెడ్డి నాగమణి

సుప్రీమ్ పాప్యులారిటీ పోటీ

ఎంట్రీ ఫీజు లేదు — మీరు బహుమతి గెలుపొందగలరు.

సహాయమునకు 66 మొత్తంగల నమూనా

9	24	21	12
19	14	15	18
16	17	20	13
22	11	10	23



మొదటి బహుమతి: ఒక టొయోటా మోటార్ సైకిల్ లేక హెలిపిజన్ సెట్. 2వ బహుమతి: ఒక టేప్ రికార్డరు లేక అటోమాటిక్ కెమెరా. 3వబహుమతి:(300లేక అపైన)జపాన్ మోడల్ 3 బ్యాండ్ అల్ వేవ్స్ట్రాన్సిస్టర్ ధర: రు.275/-లో సగం ధర. 4వ బహుమతి: (200 లేక అపైన) MW పాకెట్ సైజు జపాన్ మోడల్ ట్రాన్సిస్టర్ ధర: రు. 120/-లో సగం ధర. ప్రమోటర్ల తీర్మానం తోయమైనది. 10 (ఎది) నుంచి 25 (ఇరవై అయిదు) వరకుగల అంకెలను నిలువుగా, అడ్డంగా, అయిమూలగా ఎటుకూడినా మొత్తం 70 (డెబ్బది) వచ్చునట్లు ఒక అంకెను ఒకేసారి ఉపయోగించి సాధ్యమగునంమీద పై ఖాళీగడులను పూరించాలి. గెలుపొందినవారు బహుమతికి సంబంధించిన పోస్టేజ్, ప్యాకింగ్, రైల్వే చార్జీలు చెల్లించాలి. ఎంట్రీలు హిందీ లేక ఇంగ్లీషులో మాత్రమే పంపాలి. పరిశీలన కొరకు 45 పైబడ్డ స్టాంపులు పంపాలి.

ఆఖరి క్లోజింగ్ తేదీ; 22-12-74 ఫలితం తేదీ: 24-12-74

Director :- VISHAL ENTERPRISES (A.J.)
Aram Park, DELHI-110051.

UPSC Advt No. 49

APPLICATIONS ARE INVITED FOR THE FOLLOWING POSTS:

1. **One Dir (Sugar Control), Dte of Sugar & Vanaspati, Agri Min.** (*Post temp likely to continue indef*).
Pay: Rs. 1300-60-1600 (Pre-revised). Age: 50 yrs. EQ: Deg in Arts, Com or Sc. 7 yrs exp in respon post pref in sugar industry or a Govt orgn dealing with sugar or food controls.

2. **Three Dirs, Deptt of Tourism, Tourism & Civil Aviation Min.** (*Posts temp likely to continue indef*). (*1 post resvd for ST*).
Pay: Rs. 1100-50-1600 (Revised). Age: Between 35 to 45 yrs. EQ: (i) Deg of recog univ. (ii) Extensive travel in India with 1st hand knowledge of places of tourist interest in India. (iii) 5 yrs exp of public relations or publicity or admin work in respon capacity. (iv) Background of Indian history & culture.

3. **One SSO-I, Naval Sc & Tech Lab, Visakhapatnam** (*Post temp likely to continue indef*).
Pay: Rs. 1100-50-1600 (Revised). Age: Pref below 40 yrs. EQ: II Cl deg in Elect Engg. 4 yrs exp in res/design & dev in the field of mobile power sources.

4. **Three SSOs-I, Naval Sc & Tech Lab, Visakhapatnam** (*Posts temp likely to continue indef*).
Pay: Rs. 1100-50-1600 (Revised). Age: Pref below 40 yrs. EQ: *For Cat I (1 post)*: (i) II Cl deg in Elecon/Telecom Engg/M.Sc. Tech. (Applied Phy) (Elecon). (ii) 4 yrs exp in res/design & dev in the field of digital elecon/computers/data handling systems. *For Cat II (1 post)*: (i) Same as (i) in Cat I. (ii) 4 yrs exp in res/design & dev on servo systems/automated sensing & control devices. *For Cat III (1 post)*: (i) Same as (i) in Cat I. (ii) 4 yrs exp in res/design & dev of instrumentation systems & sensors for measuring pressure, displacement, acceleration shock, temperature etc. along with associated circuitry.

5. **One Chief Cashier, Rlys Min. (Rly Board)** (*Post pmt apptt on temp basis*).
Pay: Rs. 1100-50-1600. Age: 45 yrs. EQ: Deg of recog univ. 8 yrs exp of dealing in cash & payments of which 3 yrs in respon position involving custody & disbursement of large sums in a commercl or indstrl concern of repute, or in a bank or in a Rly Cash & Pay Deptt.

6. **One Associate Prof in Elecon & Elect Communication, Pb Engg College, Chandigarh** (*Post temp likely to continue on yr to yr basis & be made pmt eventually*) (*Resvd for ST, failing for SC and failing both unresvd*).
Pay: Rs. 800-50-1300/50-1600. Age: 40 yrs. EQ: (i) Doct deg in Elecon & Elect Communication Engg. (ii) 3 yrs teaching exp of deg classes. *Or* (i) Master's deg in Elecon & Elect Communication Engg. (ii) 5 yrs teaching, res, pract or design exp incl 3 yrs teaching exp of deg classes.

7. **Two Asstt Dirs of Music, Films Div., I & B Min.** (*1 post pmt the other temp, apptt on 5 yrs renewable contract basis*) (*Pmt post resvd for ST*).
Pay: Rs. 840-40-1000-EB-40-1200 (Revised). Age: 40 yrs. EQ: Adequate knowledge of theory & competence in practice of Indian Music. 3 yrs exp in composition of Indian Music.

9. **One Regional Dir, National Savings (Cl I, Jr), Fin Min.** (*Post pmt apptt on temp basis*).
Pay: Rs. 700-40-900-EB-40-1100-50-1300. Age: 35 yrs. Not relaxable for Government servants. EQ: (i) Deg of recog univ (ii) 2 yrs exp of public relations work or exp in respon capacity in a large commercl or Govt orgn. (iii) Knowledge of Hindi or Marathi or Gujarati.

10. **One SSO-I, Naval Sc & Tech Lab, Visakhapatnam** (*Post temp likely to continue indef*).
Pay: Rs. 700-50-1250, to be revised to Rs. 1100-50-1600. Age: Pref below 40 yrs. EQ: II Cl deg in Mech Engg with specialisation in Machine Design. 4 yrs exp in res/design & dev of marine compressors/pumps/heat exchangers/hydraulic systems.

11. **One Asstt Executive Engr (Civil), Deptt of Lighthouses & Lightships, Shipping & Transport Min.** (*Post temp likely to continue indef*) (*Resvd for ST if available, otherwise unresvd*).
Pay: Rs. 400-400-450-450-30-600-35-670-EB-35-950 (unrevised). Age. 30 yrs. EQ: A deg in Civil Engg.

12. **One Asstt Meteorologist, Agri & Irrig Min.** (*Post temp likely to continue indef*).
Pay: Rs. 350-25-500-30-590-EB-30-800-EB-30-830-35-900, to be revised to Rs. 650-30-740-35-810-EB-35-880-40-1000-EB-40-1200. Age: 30 yrs. EQ: II Cl M.Sc. in Phy, Applied Phy, Meteorology or Geophy. (Candidates in Geophy should have specialised in one of the following subjects: Meteorology, Oceanography, Hydrology, Geomagnetism or Seismology).

CORRIGENDUM

One Asstt Dir (Mech Engg), Agri Min. (UPSC Advt 42 item 8 published on 19-10-74). The post is resvd for ST candidates. Fee paid by the candidates other than ST, will be refunded in due course. Closing date extended to 6-1-75 (20-1-75 for candidates abroad). ST candidates who have applied need not apply again.

CLOSING DATE FOR RECEIPT OF APPLICATIONS IN UPSC OFFICE: 6.1.75 (20.1.75 for candidates abroad, Andaman, Nicobar and Lakshadweep).

★ The above gives abridged information of posts etc. For details and application forms, write Secretary, Union Public Service Commission, New Delhi-110011, with unstamped self-addressed envelope (23×10 cm) giving name of post, item and Advt. No.

★ Age on 1.1.75 (age concession for displaced persons, SC, ST and Govt. servants unless stated otherwise).

★ Qualifications relaxable at Commission's discretion.

★ Higher initial pay may be given according to qualifications.

★ Application Fee in Indian Postal Order for Rs. 8 (Rs. 2 for SC and ST); candidates abroad pay fee to Indian Embassy.

ABBREVIATION: SC—Scheduled Castes; ST—Scheduled Tribes; Resvd—Reserved; EQ—Essential Qualifications

INDIAN FOREST SERVICE EXAMINATION, 1975

TO BE HELD FROM 24TH JUNE, 1975

Only candidates born after 1st July, 1949 and before 2nd July, 1955 eligible. Age relaxable for SC/ST and certain other categories. *Qualifications*: Bachelor's degree with at least one of the subjects, *viz.*, Botany, Chemistry, Geology, Mathematics, Physics and Zoology or Bachelor's degree in Agriculture or in Engineering or equivalent. Details and forms obtainable from Secretary on payment of Rs. 2 by MO or Cash at UPSC counter from 16th Dec. '74.
Closing date: 3rd Feb., 1975 (17th Feb., 1975 for candidates abroad).

davp 5s0 (38) /74

Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10. Editor Narla Venkateswara Rao

శ్రీకాశవాణి

ఆదివారం డిసెంబరు 8

విజయవాడ

ఉ॥ 7-15 అమరవాణి: సంస్కృత కార్యక్రమము. 7-20 "చెప్పుకోలు" రేడియో కార్టూన్. 7-35 ప్రభాతవీణ. 7-45 హిందీ పాటలు. 8-20 కొమ్మరిల్లు. మ॥ 11-45 కల్పనలు. 12-00 ధర్మసందేహాలు. 12-40 కార్మికుల కార్యక్రమం. 1-20 చిత్రతరంగిణి 1-30 రంగవల్లి. 2-10 కంఠీరవాటి అక్కాజీరావు: వీణ. తదనంతర కృష్ణమూర్తి: మృదంగం. 3-00 దీపిక దుహితల పద్య నాటిక. సా॥ 5-30 హైదరాబాద్ వరకు 6-20బుర్రకథ, 7-15వెరకు-కర్ణ సంవాదము. 7-45 నడుస్తున్న చరిత్ర. 7-55 నాహిత్య సుధ. 8-00 యువవాణి. 8-30 జానపద గేయాలు. 9-15 భారత్ భారతి. 9-30 గజేంద్రమోక్షం: కథాకాలక్షేపం.

హైదరాబాద్—ఎ

ఉ॥ 7-30 స్తుతిమాల. 7-45 నగరవాణి. 8-20 వి ఆర్.సి. అయ్యంగార్. నేతి శ్రీరామశర్మ: వయోలిన్, డి. వెంకటేశ్వరరావు: మృదంగం. 9-10 వి. ఆర్. సి. అయ్యంగార్, 9-30 మీరు కోరిన పాటలు. మ॥ 1-10 చిత్రసీమ 1-30 రంగవల్లి 2-10 బాలవిహారం. సా॥ 5-30 బెంగాలీ పాటలు. 6-30 గ్రామసీమలు. 6-55 మాటామంచి 7-15 ఇల్లాలికి. 7-45 నడుస్తున్న చరిత్ర. 8-1) వికాసతరంగిణి 8-30 జానపదగేయాలు. 8-45 లలితసంగీతం.

హైదరాబాద్—బి

ఉ॥ 7-30 చిత్రసీమ. 8-20 నాటిక. మ॥ 2-20 స్కెచ్. 2-30బహినాస్ కాలియ. సా॥ 5-30 కర్ణాటక సంగీత. 8-05 సర్గం. 9-00 రాగరంజని.

మద్రాసు—ఎ

ఉ॥ 8.00 టి విసమశ్చిదాయం వి. వేణు రామయ్య:వయోలిన్, కోయంబత్తూర్ ఎస్. రామస్వామి: మృదంగం, ఆర్.ఎస్.కృష్ణమూర్తిరావు: ఘటం, 9-30 ఫట్లుపాడువోచె ఆకాశవాణి వృందగానం. 9-45 చిత్రగానం, 10-02 రాగం, తానం, పల్లవి: వి. కృష్ణమూర్తి అయ్యర్, వి. త్యాగరాజన్: వయోలిన్ మద్రాస్ ఎ కన్నన్: మృదంగం. మ॥ 1-00 ఇళయ భారతం. 3-00 సంక్షిప్త చిత్రం (తమిళం) 4-02 విడుదలికేట్టపై. సా॥ 8-30 బర్సా. 8 45 ఇన్నిశై: శ్రీరంగం గోపాలరత్నం. 9.15 ఎస్ రమణి: వేణువు. వి ఎల్. వేదగిరి: వయోలిన్, పాల్గాట్ ఆర్. హరిహరన్: మృదంగం. రామనాథపురం ఎం.ఎస్.కందస్వామి: కంజీర.

మద్రాసు—బి

ఉ॥ 9-10 అటవిడుపు. మ॥ 1-30 న్యాయం నవ్వింది: నాటిక. 2-30 కలారంగం. 3-00 హుమాకి. సా॥ 6-30 ఇళయ భారతం.

శ్రీ మాలవీయ అల్జీర్స్ రాక

అల్జీర్స్, డిసెంబరు 6— భారత పెట్రోలియం శాఖ మంత్రి శ్రీ కె. డి. మాలవీయ మూడు రోజుల పర్యటనపై మొన్న ఇక్కడకు వచ్చారు.

పెట్రోలు సంక్షోభంపైన, ఉత్పత్తి వినియోగ దేశాలమధ్య సహకారానికిగల అవకాశాలపైన చర్చల నిమిత్తం ఇక్కడకు వచ్చారు

హైదరాబాద్‌లో రంజీ ట్రోఫీ

తమిళనాడు జట్టుచే నాలుగు వికెట్లకు 74 పరుగులు

మొదటిరోజు లంచ్ విరామ సమయానికి స్కోరు

హైదరాబాద్, డిసెంబరు 6—ఇక్కడ హైదరాబాద్ జట్టులో జరుగుతున్న దక్షిణ మండలం రంజీట్రోఫీ పోటీలో తమిళనాడు జట్టు మొదటిరోజున టాస్ గెలిచి బ్యాటింగ్ ప్రారంభించింది. లంచ్ విరామ సమయానికి తమిళనాడు జట్టు నాలుగు వికెట్ల నష్టానికి 74 పరుగులు చేసింది.

అబ్దుల్ జబ్బార్ 12 పరుగులతోను, శ్రీ టి ఇ శ్రీనివాసన్ అయిదు పరుగులతోను బ్యాటింగ్ చేస్తున్నారు.

వెస్టిండీస్—నార్జోన్ క్రికెట్ మ్యాచ్

జలంధర్, డిసెంబరు 6—నార్జోన్‌తో ఇక్కడ మూడురోజుల జరగనున్న క్రికెట్ పోటీలో వెస్టిండీస్ జట్టు నేడు మొదటి రోజున టాస్ గెలిచి బ్యాటింగ్ ప్రారంభించింది. లంచ్ విరామ సమయానికి వికెట్ నష్టానికి 84 పరుగులు చేసింది.

విదర్భ - సెంట్రల్‌జోన్ రంజీ ట్రోఫీ

ఇండోర్, డిసెంబరు 6— సెంట్రల్ జోన్‌కు, మధ్యప్రదేశ్ జట్టుకు ఇక్కడ జరుగుతున్న రంజీట్రోఫీ పోటీలలో విదర్భ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో లంచ్ తర్వాత గంటసేపటికి 134 పరుగులతో ఆలౌట్ అయ్యింది.

కేరళ—కర్ణాటక రంజీట్రోఫీ

బెలిచేరి, డిసెంబరు 6—కేరళ, కర్ణాటక జట్ల మధ్య జరుగుతున్న రంజీట్రోఫీ పోటీలలో నేడు మొదటి రోజున లంచ్ సమయానికి కర్ణాటక జట్టు నాలుగు వికెట్ల నష్టానికి 120 పరుగులు చేసింది.

శ్రీ బి. రమణాథ్ 18 పరుగులతోను, శ్రీ కిర్మాని ఎనిమిది పరుగులతోను బ్యాటింగ్ చేస్తున్నారు.

అలాన్ రోకు డాక్టరు పి. శివారెడ్డి సలహా

హైదరాబాద్, డిసెంబరు 6— ఇటీవల వెస్టిండీస్ క్రికెట్ ప్లేయర్ అలాన్‌రోను పరీక్షించిన సరోజనీదేవి కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి. శివారెడ్డి, కాంటాక్ట్‌లెన్స్ పెట్టకోవలసిందిగా సలహా ఇచ్చారు.

సాఫ్ట్ కాంటాక్ట్‌లెన్స్ ఇండియాలో లభించుటనే విషయం పరిశీలిస్తానని డాక్టరు రెడ్డి అన్నాడు.

ఇంటర్ యూనివర్శిటీ మహిళా టెన్నిస్ పోటీలు

ఛాంపియన్‌గా మద్రాసు విశ్వవిద్యాలయం గెలుపు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విశాఖపట్నం, డిసెంబరు 6— అంతర్విశ్వవిద్యాలయంమహిళా టెన్నిస్‌సింగిల్స్, డబుల్స్ ఛాంపియన్‌షిప్‌ను ఈ ఏడాది కూడ మద్రాసు యూనివర్శిటీ తిరిగి నిలబెట్టుకుంది. మద్రాసుజట్టు నిన్న సాయంత్రం బెంగుళూరు యూనివర్శిటీ జట్టుపై విజయం సాధించింది.

ఫస్ట్ సింగిల్స్ మ్యాచ్‌లో మిస్ రమ (మద్రాసు), మిస్ జ్యోతి రమణ (బెంగుళూరు)పై 6-3, 6-1 స్కోరుతో గెలిచారు. సెకండ్ సింగిల్స్‌లో మిస్ పద్మిణి వేదాచలం (మద్రాసు), మిస్ మేరీ జయ (బెంగుళూరు)ను ఓడించారు.

డబుల్స్ పోటీలో మద్రాసుకు చెందిన రమణాథన్ సూయెజ్ తరచినపుడు ఇఫ్రా యెల్‌కు వెళ్ళే నౌకలను అనుమతించడం జరుగుతుందని ఈజిప్టు ప్రభుత్వం ఇఫ్రా యెల్‌కు వాగ్దానంచేసినట్లు ఇఫ్రా యెల్ విదేశాంగ మంత్రి ఇగాల్ ఎలాన్ అన్నారు

జూదగాళ్ళకు శిక్ష

థర్డ్ అడిషనల్ జూడిషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీ కె. శ్రీహరిరావు ఒక్కరం అట అనే జూదాన్ని నిర్వహిస్తున్న షేక్ ఖాదికి నెలరోజుల జైలుశిక్ష, 500 రూపాయిల జరిమానా విధించారు. నీ పోతురాజు అనే వ్యక్తికి కూడా వంద రూపాయిల జరిమానా, నెల రోజుల జైలు శిక్ష విధించాడు.

పసిటౌన్ పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎస్. సాయిబాబా పై ఇద్దరిని అరెస్టు చేసి చార్జిషీటు దాఖలు చేశారు. ఈ కేసులో శ్రీ సాయిబాబాకు వందరూపాయిల బహుమానం ఇవ్వవలసిందిగా మేజిస్ట్రేట్ శ్రీశ్రీహరిరావు పోలీసు ఎస్.పి కి సిఫారసు చేశారు.

విజయకృష్ణా సూపర్‌బజారు

విజయవాడవారిచే ఈ క్రింది ఖాళీ సంచులు అమ్మకమునకు కొటేషన్లుపిలవడమైనది.

74 KG ల బియ్యం సంచులు 40,000

పదరు ఖాళీ సంచులను కొనదలచినవారు వారియొక్క కొటేషన్లు, ఎన్ని సంచులు కొనదలచినది తెలియజేయుచూ ఈ క్రింది అడ్రసు వారికి వీలు వేసిన తవర్లను ది. 11-12-74 సాయంత్రము 5-00 గంటల లోపుగా అందునట్లు పంపవలెను. పదరు కొటేషన్లతోటాటు సెక్యూరిటీ డిపాజిట్ రు. 2000/-లు స్టోర్సులో చెల్లించి రశీదు జతపరచవలెను. వరుకును చూడదలచిన వారు మ్యూజియం రోడ్డులోని స్టోర్సు గోడౌను నందు చూడవచ్చును. కొటేషన్లు ది. 11-12-74 సాయంత్రము 5-30 గంటలకు పి. సి. సి స్టోర్సులో పరిశీలించి తగు నిర్ణయము చేయవలయును. కొటేషన్లు అంగీకరించుటకు, తిరస్కరించుటకు అధికారము సూపర్ బజార్ వారిదే తుది నిర్ణయం.

మేనేజింగ్ డైరెక్టరు

విజయవాడ
తేదీ 3-12-74

విపణివీథి

బంగారం, వండి

బొంబాయి, డిసెంబరు 6—

బంగారం స్టాండర్డ్	511-00
వెండి (.999)	1070-00
.. (.916)	1055-00

మద్రాసు, డిసెంబరు 6—

బంగారం సావరిన్	—
.. ప్రయోజనకి	—
.. సావరిన్	—
వెండి కిలో	1175-00
.. పదిగ్రాములు	11-70

బెల్లం

అనకాపల్లిలో ఒకటవ రకం	166-00
మూడవ రకం	148-00
తునిలో ఒకటవ రకం	185-00
" మూడవ రకం	140-00

చేనేత పరిశ్రమ సమస్యల పరిష్కారానికి అగ్రప్రాధాన్యం

లోకసభలో మంత్రి శ్రీ ఛటోపాధ్యాయ హామీ

న్యూఢిల్లీ, డిసెంబరు 6— శివరాజు కమిటీ సిఫారసులపై నిర్ణయం తీసుకునే సమయంలో చేనేత పరిశ్రమ సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని వాణిజ్య శాఖ మంత్రి శ్రీ డి. పి. ఛటోపాధ్యాయ నేడు లోకసభలో చెప్పారు.

శ్రీ పురుషోత్తం కాకోడ్కర్ అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ, చేనేత, మరమగ్గాల పరిశ్రమల సమస్యలను పరిశీలించిన కమిటీ నివేదికను ప్రస్తుతం ఉన్నాధికార సంఘం పరిశీలిస్తున్నదని మంత్రి తెలియజేశారు. ఆ నివేదికపై ప్రభుత్వం తుది నిర్ణయం చేసేసమయంలో మరమగ్గాల పరిశ్రమ ప్రయోజనాల రక్షణకు లగిన జాగ్రత్త కూడా తీసుకోవడం జరుగుతుందని శ్రీ ఛటోపాధ్యాయ చెప్పారు.

అనంతరం ప్రశ్నలకు సమాధానం చెబుతూ, గత మూడు, నాలుగు నెలలలో నూలు సప్లయి పరిస్థితి చాలా మెరుగైందని, ఇప్పుడు సమస్య నూలు నిల్వలు పేరుకుపోవడమని మంత్రి అన్నారు.

చేనేత, మరమగ్గాల సంస్థలలో బట్టల నిల్వలకు సంబంధించిన పరిస్థితికూడా మెరుగౌతున్నదని శ్రీ ఛటోపాధ్యాయ తెలియజేశారు.

పాట్నా సమీపాన పోలీసు కాల్పులు: ఇద్దరికి గాయాలు

పాట్నా, డిసెంబర్ 6 — బీహార్ అసెంబ్లీ స్పీకర్ శ్రీ హరివన్ మిశ్రా మొన్న డాక్టర్ రాజేంద్రప్రసాద్ జన్మదినోత్సవంలో పాల్గొనడానికి శరణ్ జిల్లాలోని సైర్వా వెళ్ళినప్పుడు రాజేంద్ర ఆశ్రమం పెద్ద దౌర్జన్య చర్యలకు దిగిన గుంపును చెదరగొట్టడానికి మిత్రం పోలీసులు కాల్పులు జరపగా, ఇద్దరు గాయపడ్డారు.

ఎంతో బలిష్ఠమైనది. అతివేగమైనది- హెర్క్యులిస్ సైకిల్.



సందేహంలేదు. అధికమైన బరువులని సునాయాసంగా మోయగలగాలనే ఉద్దేశంతోనే మేము హెర్క్యులిస్ సైకిలుని ఎంతో బలిష్ఠంగా నిర్మించాము. చూశారా? దాని ఫ్రేము మిక్కిలి దృఢమైన ఉక్కు గొట్టాలతో చేయబడింది. వీలీల్ మరియు సైకిలు చెయిను శీఘ్రంగా త్రొక్కడాని అనువుగా టెంపర్డ్ స్టీలుతో చేయబడ్డాయి. చేతులకు మంచి పట్టుకోసమూ, సులభంగా బ్రేకు చెయ్యడానికి వీలుగానూ హేండిల్ బార్ అందంగా తీర్చిదిద్దబడింది.

హెర్క్యులిస్‌లో ప్రతి ఒక్క భాగమూ విడ్డాన శాస్త్రీయ్యా తైనా చేయబడింది. అందువల్ల సునాయాసంగా త్రొక్కొచ్చు.

టి. ఐ. సైకిల్స్ ఆఫ్ ఇండియా
అంబత్తూరు, మద్రాసు 600053

హెర్క్యులిస్

- ప్రపంచంలోకెల్లా అతి బలిష్ఠమైన సైకిల్.

TH 7678

నటనకు నిర్వచనము చెప్పిన నటసమ్రాట్ అక్కినేని తన కళాజీవితంలో మహోన్నత ప్రమాణాల్ని సృష్టించి నాటికి నేటికి ప్రజల హృదయాలలో చిరస్మరణీయంగా నిలిచిన అపూర్వ కళాఖండం!

వి, వారం

నటసమ్రాట్ నటించిన

వినోదా పిక్చర్స్

దర్శకత్వం: వేదాంతం రాఘవయ్య

22 సంవత్సరాల తర్వాత విడుదలై ఆంధ్ర, నైజాంలలో మొదటి వారంలోనే 8 కేంద్రాల్లో

రు. 198,768 లు వసూలు చేసిన చిత్రం

ANNAPURNA